నమస్తే తెలంగాణ
సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 15°

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntsuryapet.com పేజీలు 16

విధులతోపాటు పరిసరాల శుభ్రత

16 లో..

- పార్కులను తలపించేలా పోలీసు కార్యాలయాలు
- ఇకపై ప్రతివారం ఖాళీ సమయంలో 'పిటిక్' నిర్వహిస్తాం
- అందుబాటులో ఉన్న సిబ్బంది మాత్రమే పాల్గొనాలి
- ఎస్పీ ప్రకాష్‌జాదవ్



పిటిక్‌లో భాగంగా సిబ్బందితో కలిసి తట్టలో మట్టిని ఎత్తుతున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్‌ను మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు తదితరులు ఉన్నారు.



ఉపాధి ప్రణాళిక సిద్ధం

వివరాలు 3 లో..

- 2018-19గాను 57.20 లక్షల పనిదినాలు లక్ష్యం
- 2017-18లో 70.29 లక్షల పనిదినాలు..
- ఇప్పటివరకు చేసింది 55.20 లక్షల పనిదినాలు
- 13.12 లక్షల పనిదినాలు తక్కువ అంచనాతో ఈ ఏడాది ప్రణాళిక
- పనిదినాల కల్పనలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో జిల్లా



ఈ ఏడాది ఉపాధి ప్రణాళిక సిద్ధమైంది. 2018-19 సంవత్సరానికిగాను 57.20 లక్షల పనిదినాలను కల్పించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో కూలీకి రూ.187 చొప్పన 57.20 లక్షల పనిదినాలకు రూ.110 కోట్లు చెల్లించనున్నారు. 2017-18 సంవత్సరంలో 70.29 లక్షల పనిదినాలకుగాను ఇప్పటివరకు 55.20 లక్షల పనిదినాలను కల్పించారు. వీటికి కూలీలకు వేతన రూపంలో రూ.60.20 కోట్లు చెల్లించగా. సామగ్రి రూపేన రూ. 21.75 కోట్లు ఇచ్చారు. ఈ సారి 13.10 లక్షల పనిదినాలను తగ్గించి ఉపాధి ప్రణాళిక తయారు చేశారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలనే లక్ష్యంగా ఉపాధి ప్రణాళిక తయారు చేయగా దీనిని కలెక్టర్ ఆమోదానికి పంపనున్నారు.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా
బోయిళ్ల విద్యాసాగర్

3 లో..



- సొంతూరు నూతనకల్ మండలం ఎడవెల్లి గ్రామం
- తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరాటం
- గుర్తించి పదవి కట్టబెట్టిన సీఎం కేసీఆర్
- నియామకంపై స్థానిక టీఆర్‌ఎస్ నాయకుల హర్షం

కిరాతకం

2 లో..

- కూతురుకు విషమిచ్చి తానూ తాగిన తండ్రి
- గొడవపడిన అత్తపై బ్లేడుతో దాడి
- చింతలపాలెం మండలం తమ్మారంలో ఘటన

భార్యాభర్తల తగాద తీవ్ర ఘాతుకానికి దారితీసింది. కన్నప్రేమను మరిచి 13 నెలల కూతురికి పాలల్లో ఎలుకల మందు కలిపి తాపించాడు తండ్రి. ఆపై తానూ తాగాడు. గొడవపడిన అత్తను బ్లేడుతో దారుణంగా గొంతుకోశాడు. ఘటన చింతలపాలెం మండలం తమ్మారంలో మంగళవారం జరిగింది. కూతురు, తండ్రి చికిత్స పొందుతుండగా, అత్త పరిస్థితి విషమంగా ఉంది.



చికిత్స పొందుతున్న అత్త లక్ష్మి

– చింతలపాలెం

అక్రమాలకు చెక్ పెట్టేందుకే
ఈ పాస్‌లు

- ప్రతీ డీలర్ తప్పనిసరిగా వినియోగించాలి..
- రేషన్ డీలర్ల అవగాహన కార్యక్రమంలో జేసీ సంజీవరెడ్డి

వివరాలు 3లో...



డీలర్లకు ఈ-పాస్ మిషన్లను అందజేస్తున్న జేసీ సంజీవరెడ్డి, సివిల్ సప్లై అధికారులు

ప్రతిరోజూ
పౌష్టికాహారం

- ఎస్సీ వసతి గృహాల్లో మారిన మెనూ
- ఇక నిత్యం గుడ్డు, వారానికోసారి చికెన్
- ఉదయం టిఫిన్.. సాయంత్రం స్నాక్స్
- జిల్లాలో 3600 మంది విద్యార్థులకు లబ్ధి

వివరాలు 14లో...

క్రైం ఖబర్



పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎస్పీ	ప్రకాష్‌జాదవ్	8332901100
ఎస్పీ	కంట్రోల్ రూం నెంబర్	918684224100
ఏఎస్పీ	షేక్ ఇస్మాయిల్	9440795601
నాగేశ్వర్‌రావు	సూర్యాపేట డీఎస్పీ	9440795624
రమణారెడ్డి	డీఎస్పీ కోదాడ	8332902421
డి.శ్రీనివాస్ (సూర్యాపేట)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902638
శివశంకర్	సీఐ సూర్యాపేట టౌన్	9440795627
ప్రవీణ్‌రెడ్డి	సీఐ సూర్యాపేటరూరల్	9440795625
శీనయ్య	సీఐ తుంగతుర్తి	9440795696
రజితారెడ్డి	సీఐ కోదాడ	9440795653
జి.రవి	సీఐ కోదాడరూరల్	9440635632
నర్సింహారెడ్డి	సీఐ హుజూర్‌నగర్	9440795697

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

కిరాతకం

- కూతురుకు విషమిచ్చి తానూ తాగిన తండ్రి
- గొడవపడిన అత్తపై బ్లేడుతో దాడి
- చింతలపాలెం మండలం తమ్మారంలో ఘటన



చికిత్స పొందుతున్న పాప నవ్యశ్రీ, తండ్రి నర్సింహారావు

చింతలపాలెం : కుటుంబ కలహాలతో విచక్షణ జ్ఞానం మరిచి కూతురికి ఎలుకల మందు తాపించి.. అపై తానూ తాగాడు.. అపై గొడవపడిన అత్తపై మృగంలా దాడి చేసి గొంతు కోశాడు ఓ అల్లుడు.. ఈ ఘటన చింతలపాలెం మండలం తమ్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ్మారం గ్రామానికి చెందిన చిల్లా నర్సింహారావుకు భార్య లావణ్య, కూతురు నవ్యశ్రీ(13నెలలు) ఉంది. వీరికి ఐదేళ్ల క్రితం వివాహమైంది. నర్సింహారావు మేళ్లచెర్వు సువర్ణ సిమెంట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు అక్కడే ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. రెండు రోజుల సెలవులు రావడంతో సొంతూరు వచ్చి అదే గ్రామంలోని అత్తగారింటికి కుటుంబసభ్యులతో వెళ్లాడు. ఈ క్రమంలో భార్య, భర్తల మధ్య గొడవలు రావడంతో మంగళవారం ఉదయం పాలల్లో ఎలుకల మందు కలిపి తన కూతురికి తాపించి.. తానూ తాగాడు.. గమనించి భార్య లావణ్య కూతురిని స్థానిక దవాఖానకు తీసుకెళ్లింది. అంతలోనే అత్త లక్ష్మి, అల్లుడి మధ్య తగాదా మొదలైంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆమెపై దాడి చేసి బ్లేడుతో గొంతు కోశాడు. రక్తపు మడుగులో ఉన్న అత్త లక్ష్మిని స్థానికులు గమనించి హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. కుమార్తె నవ్యశ్రీకి మేళ్లచెర్వు ప్రైవేటు దవాఖానలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో కోదాడలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. నర్సింహరావును హుజూర్‌నగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నర్సింహారావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

సాగర్ ఎడమకాల్వలో విద్యార్థి గల్లంతు



అనాస్(ఫైల్)

వేములపల్లి : నాగార్జునసాగర్ ఎడమకాల్వలో పడి ఓ విద్యార్థి గల్లంతైన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడలోని ఇస్లాంపురానికి చెందిన ఎస్‌కే.అనాస్ స్థానిక అరవింద జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జనవరి 1న సెలవురోజు కావడంతో అదే కళాశాలకు చెందిన మరికొంతమంది స్నేహితులతో కలిసి వేములపల్లిలోని సాగర్ ఎడమకాల్వ వద్దకు వెళ్లాడు. అయితే కాలువ మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అనాస్ కాల్వలోకి పడిపోయాడు. పడిపోయిన స్నేహితుడిని చూసి భయంతో తోటి మిత్రులు పారిపోయారు. మంగళవారం ఉదయం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాల్వకట్టపై ఉన్న బండి, చెప్పులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు విద్యార్థికి సంబంధించిన ద్విచక్ర వాహనం ద్వారా ఆచూకి తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం విద్యార్థి తండ్రి అన్వర్‌పాష తన కొడుకు కన్పించడం లేదని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని గల్లంతైన విద్యార్థి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రేమ విఫలమైందని రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య

నల్లగొండక్రైం : ప్రేమ విఫలమైందని రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ సమీపంలో రైలు పట్టాలపై మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి యాదాద్రి జిల్లాలోని బండసోమారం గ్రామానికి చెందిన కె.మహేష్(25) భువనగిరిలో మూడు సంవత్సరాల క్రితం ఐటీఏ పూర్తి చేశాడు. ఆ సమయంలో ఒక అమ్మాయిని ప్రేమించగా ఆమె అంగీకరించలేదు. అప్పటి నుంచి మహేష్ మనస్తాపంతో బాధపడుతూ నెల రోజుల క్రితం ఆత్మహత్య చేసుకునేందుకు నల్లగొండ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. గమనించిన రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. తిరిగి మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకి తరలించినట్లు రైల్వే ఎస్ఐ అచ్యుత్తమ్ తెలిపారు.

వేధింపులు తాళలేక వివాహిత..

నార్కట్‌పల్లి : వేధింపులు తాళలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంలలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణ వెల్లెంలకు చెందిన దామెర వెంకన్న, లక్ష్మి(30)కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మద్యానికి బానిసైన భర్త వెంకన్న ఏ పనులు చేయక లక్ష్మిని వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో వేధింపులు తాళలేక లక్ష్మి సోమవారం రాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. చుట్టుపక్కలవారు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి సోదరుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శిశుగృహకు ఆడశిశువు అప్పగింత



చిన్నారిని శిశుగృహకు తరలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, ఆడశిశువు

హాలియా, నమస్తే తెలంగాణ : రెండవ సంతానంలో పుట్టిన ఆడశిశువును సాకే ఆర్థిక స్థోమత లేక 19 రోజుల అనంతరం నల్లగొండ శిశుగృహకు అప్పగించిన సంఘటన హాలియాలో మంగళవారం చోటు చేసుకుంది. అనుముల ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం జయరాంతండాకు చెందిన రమావత్ భీమా, నాగమణి దంపతులకు మొదటి ఆడపిల్ల పుట్టింది. తిరిగి గత నెల 13న రెండవ సంతానంలో కూడా ఆడశిశువే జన్మించింది. ఆడపిల్లను సాకే ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమ రెండవసంతానంగా పుట్టిన పాపను అంగన్‌వాడీ అధికారులకు అప్పగించడానికి వచ్చారు. దీంతో గత నెల 16న ఐసీడీఎస్ అధికారులు ఆడపిల్లల రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తో గిరిజనదంపతులు తమ బిడ్డను తామేసాదుకుంటామని మనస్సు మార్చుకుని తిరిగి తమ ఇంటికి తీసుకు వెళ్లారు. తిరిగి మంగళవారం దంపతులిద్దరూ శిశువును అప్పగించడానికి రావడంతో దంపతులకు ఐసీడీఎస్ అనుముల సీడీపీఓ గంధం పద్మావతి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఐనప్పటికీ తల్లిదండ్రులు వారి మాటను వినకపోవడంతో ఆడశిశువును నల్లగొండ శిశుగృహకు అప్పగించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

నిడమనూరు : మద్యం సేవించి వాహనం నడిపిన నేరానికి గాను వ్యక్తికి జైలు శిక్షను విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. కోర్టు నాజిర్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 13న త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ హుస్సేన్ మద్యం సేవించి పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఆరిఫ్ మంగళవారం నిందితుడు హుస్సేన్‌ను కోర్టులో హాజరుపర్చారు.

కేసును విచారించిన జడ్జి నిందితుడికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షను ఖరారు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శ్రీకాంత్ మృతదేహం

చిట్యాల : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 31న హైదరాబాద్‌లోని అంబర్‌పేటకు చెందిన దేవరుప్పల శ్రీకాంత్(22) తన మిత్రుడితో కలిసి గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మండలంలోని వెల్మినేడు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గరకు రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన శ్రీకాంత్‌ను హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



భిక్షం మృతదేహం

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడు మృతి

చిట్యాల : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దకాపర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డెగాని భిక్షం(54) సోమవారం సాయంత్రం కల్లు గీయడానికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు వ్యవసాయబావుల వద్ద వెతుకినా అచూకీ లభించలేదు. అర్ధరాత్రి సమయంలో గ్రామ శివారులో తాటిచెట్టు వద్ద భిక్షం మృతదేహాన్ని గుర్తించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలాగోపాల్ తెలిపారు.

బైకును ఢీకొన్న లారీ

- త్రుటిలో తప్పిన ప్రాణాప్రాయం

కొండమల్లేపల్లి : బైకును లారీ ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలు కోసం బంక్‌లోకి వస్తున్న పల్సర్ బైకు పైకి టిప్పర్ దూసుకెళ్లడంతో బైక్ లారీ కిందపడి నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో బైకుపై ఉన్న ఇద్దరు యువకులు పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.



లారీ కింద ఇరుక్కుపోయిన బైకు

ఉపాధి ప్రణాళిక సిద్ధం

- 2018-19గాను 57.20 లక్షల పనిదినాలు లక్ష్యం
- 2017-18లో 70.29 లక్షల పనిదినాలు..
- ఇప్పటి వరకు చేసింది 55.20 లక్షల పనిదినాలు
- 13.12 లక్షల పనిదినాలు తక్కువ అంచనాతో ఈ ఏడాది ప్రణాళిక
- పనిదినాల కల్పనలో రాష్ట్రంలో 4వ స్థానంలో జిల్లా



సూర్యాపేట, నమస్తే తెలంగాణ : జాతీయ ఉపాధి హామీ పథకం 2005-06 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఈ పథకానికి చట్టం చేసింది. గ్రామాల్లో ఉండే కూలీలకు ఉపాధి కల్పించడం, కరువు సంభవించినప్పుడు గ్రామాలను వదిలి వలసలు వెళ్లకుండా పనులు కల్పించే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు పొందిన కుటుంబానికి సంవత్సరంలో 100 రోజులు తప్పని సరిగ్గా పని కల్పించాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 2017-18 సంవత్సరానికి గాను 23 మండలాల్లో 323 గ్రామాల్లో 2,73,995 కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేశారు. ఇందులో 6,36,061 మంది సభ్యులుగా ఉన్నారు. 2017-18 సంవత్సరానికిగాను జిల్లాలో 70.29 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ఆ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. ఇప్పటివరకు 55.20 లక్షల పనిదినాలను కల్పించారు. అంటే 1,53,795 కుటుంబాలలో 2,79,913 మంది కూలీలకు మాత్రమే పని కల్పించారు. ఇందులో కూలీలకు వేతన రూపంలో రూ.60.20 కోట్లు, సామగ్రి రూపేన రూ.21.75 కోట్లు ఇచ్చారు. ఈ పథకంలో ఒక వ్యక్తికి రోజు రూ. 187 కూలీ అందించాల్సి ఉంది. కానీ 2017-18 సంవత్సరంలో చేప్పటిన ఉపాధి పనికి ప్రభుత్వం ఇచ్చిన కూలీ సగటున రోజుకు ఒక వ్యక్తికి రూ.110 మాత్రమే కూలీని పొందారు. ప్రభుత్వం నిర్దేశించిన కూలి కన్నా తక్కువగా కూలి తీసుకున్న వారు అధికంగా ఉన్నారు. ఉపాధి హామీ పథకంలో గుర్తించిన పనిలో 60 శాతానికి తగ్గకుండా లేబర్ కంపోనెంట్, 40శాతం మించకుండా మెటీరియల్ కంపోనెంట్ ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేశారు.

2018-19లో 57.20 లక్షల పనిదినాలు

గత ఏడాది 70.29 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఇప్పటి వరకు జిల్లాలో 55.20 లక్షల పనిదినాలను కల్పించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 2017-18 సంవత్సరంలో చేపట్టిన పనుల ఆధారంగా మరో 2 లక్షల పనిదినాలను పెంచి 2018-19 సంవత్సరానికి రూ.57.20 లక్షల పనిదినాలను లక్ష్యంగా పెట్టుకుని ఉపాధి ప్రణాళికలను తయారు చేశారు. మార్చి నెల వరకు పనుల సంఖ్య కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో పనులను గుర్తించి అక్కడ చేయాల్సిన పనుల ఆధారంగా ప్రణాళికలను తయారు చేశారు. ఇప్పటికే గ్రామాలలో ఉపాధి కూలీ చేసే సంఘాల్లో ప్రక్షాళనలు జరుగుతున్నాయి. ఒక్కొక్క గ్రూప్‌లో 100 రోజులు పనిచేసిన సభ్యులందరినీ ఒకే గ్రూప్ కిందికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతున్నది. దీంతో ప్రభుత్వం ఒక వ్యక్తికి 100 రోజుల పని కల్పించడంతోపాటు రోజు అందించాల్సిన వేతనం రూ. 187 చేరుకునే అవకాశం ఉంది. దీని వల్ల పనిచేసే వారికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

కూలీలు చేసే పనులు

ఈ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీయడం, కాలువల్లో పేరుకు పోయిన పూడిక, చెత్తను తొలగించడం, వ్యవసాయ భూముల వద్దకు బాటలు నిర్మించడం, ఇంకుడు గుంతలు, కందకాలు తీయడం, బావుల తవ్వకం, రోడ్ల నిర్మాణాలు, మొక్కలు నాటడం, శ్మశాన వాటికలు, కిచెన్ షెడ్ల నిర్మాణం తదితర పనులు చేస్తారు. మెటీరియల్ కంపోనెంట్ కింద భవనాలు, కంపౌడ్ వాల్స్, సీసీ రోడ్లు నిర్మాణం వంటివి చేయాల్సి ఉంటుంది. ఈ పనులను ఆయా గ్రామాల్లో గుర్తించి కూలీలతో చేయిస్తారు.

ఈ ఏడాది రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తాం



ఉపాధి హామీ పథకంలో 2017-18 సంవత్సరంలో ఎక్కువ పనిదినాలు కల్పించిన జిల్లాగా సూర్యాపేట రాష్ట్రంలోనే 4వ స్థానంలో ఉన్నది. పనులను త్వరగా గుర్తించి ఈ ఏడాది రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండే విధంగా ప్రణాళికలను తయారు చేశాం. 2018 -19 సంవత్సరానికి 57.20 లక్షల పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాం. జిల్లా కలెక్టర్ ఆమోదం తరువాత ఈ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం.

– సుందరి కిరణ్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి, సూర్యాపేట

అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ పాస్‌లు

- నియోజకవర్గస్థాయి డీలర్ల శిక్షణ తరగతుల్లో జేసీ సంజీవరెడ్డి

సూర్యాపేటటౌన్ : సివిల్ సప్లై వ్యవస్థలో పకడ్బందీ ప్రణాళికలు లేక పోవడం వల్లనే ఇంతకాలం ఆశాఖలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అనంతరం ప్రవేశపెట్టిన ఈ-పాస్ మిషన్ల ద్వారా ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ఉంటుందని జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి డీలర్లకు ఈ పాస్ మిషన్ల వినియోగంపై నిర్వహించిన శిక్షణ, అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. డీలర్లు ఈపాస్ మిషన్ల ద్వారానే లబ్ధిదారులకు రేషన్ అందించాలన్నారు. సంబంధిత లబ్ధిదారుల వేలిముద్రను, రేషన్‌కార్డు నెంబర్‌ను తప్పకుండా మిషన్‌లో పొందుపర్చాలన్నారు. ఇంతే కాకుండా ఈపాస్ మిషన్ ద్వారా కాకుండా లబ్ధిదారులకు గతంలో లాగానే పేపర్‌పైన రాసుకొని ఇస్తే అది డీలర్‌కే నష్టమన్నారు. నూటికి నూరుశాతం ఈపాస్‌ల మిషన్లను ప్రతి డీలర్ వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా ఈపాస్ వాడే విధానాన్ని మిషన్ ఆపరేటర్లతో పరిపూర్ణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం వినియోగించకుంటే ఏ డీలర్‌కు కూడా ప్రజల నుంచి ఇబ్బందులు రావన్నారు. అనంతరం మిషన్లను డీలర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ కాశీవిశ్వనాథం, డీఎం రాంపతి, డీఎస్‌ఓ అనురాధ, ఏసీఎస్‌ఓ మాధవి, డీటీసీఎస్‌లు సురేష్, బ్రహ్మయ్య, డీలర్ల సంఘం నాయకులు చక్రహరి నాగరాజు, కుంబం రాజేందర్, వీరేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజలకిస్తున్న కాస్మోటిక్ కిట్లను వినియోగించుకోవాలి

- జేసీ సంజీవరెడ్డి

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకిస్తున్న కేసీఆర్ కాస్మోటిక్స్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేటలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో కేసీఆర్ కాస్మోటిక్స్ కిట్‌ను విద్యార్థినులకు అందించి మాట్లాడారు. విద్యార్థులకు ఉన్నత చదువులకు గాను ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికపరమైన సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థినీని మీ లక్ష్యం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే ఎంతో కష్టపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎన్.సంజీవరావు, కార్యాలయ అధికారి ఎం.డీ.అంజద్‌ఖాన్, ఎం.విజయ, భాస్కర్, కె.కవిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు కేసీఆర్ కాస్మోటిక్ కిట్‌ను అందిస్తున్న జేసీ సంజీవరెడ్డి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బోయిళ్ల విద్యాసాగర్



నూతనకల్ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్ ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన బోయిళ్ల రామచంద్రయ్య గౌరమ్మ దంపతుల కుమారుడు విద్యాసాగర్ తన ప్రాథమిక విద్యను యడవెల్లిలో, ప్రాథమికోన్నత విద్యను నూతనకల్‌లో పూర్తి చేసి ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఓయూలో విద్యార్థిగా ఉద్యమంలో పాల్గొంటూ ఎంఏ, ఎంఫిల్ పూర్తి చేశాడు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి నాయకుడికి పదవులు కట్టబెడుతున్న సీఎం కేసీఆర్ 2001నుంచి విద్యార్థి నాయకుడిగా తనవెంట పోరాడుతున్న విద్యాసాగర్‌ను గుర్తించి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. ఆయన నియామకం పట్ల టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, కార్యదర్శులు కందాల దామోదర్ రెడ్డి, ఎల్మినేటి కృష్ణప్రశాంత్, కొమ్ము నాగేశ్వర్‌రావు, చూడి లింగారెడ్డి, బిక్కి బుచ్చయ్య, యడ్ల శ్రీనివాస్, తూముల వెంకటేశ్వర్‌రావు, గాజుల ఆంథ్రయ్య, తూముల జనార్దన్‌రావు, నెల్లుట్ల కృష్ణ, బాబు, మహేశ్వరం మల్లికార్జున్ హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్
- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేటఅర్బన్ : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న సమస్యలను రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జీవీవీ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి ప్రైవేట్ పాఠశాలలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రైవేట్ పాఠశాలలు తమ వంతు భాగస్వామ్యం అందించాలని కోరారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు మున్సిపల్ ట్యాక్స్‌లు, కమర్శియల్ ట్యాక్స్‌ల నుంచి మినహాయింపు ఇవ్వాలని, విద్యుత్ బిల్లులను కమర్శియల్ నుంచి డెమోస్టిక్ కనెక్షన్లుగా మార్చాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు మిషన్ భగీరథ ద్వారా నల్లాల ద్వారా మంచినీరు అందించాలన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పాపిరెడ్డి

అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ మారం లింగారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు, గాలి రమేష్, పగడాల ఉపేందర్, నాగయ్య పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో బ్లాక్‌డే

నీలగిరి : డాక్టర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ఎన్‌ఎంసీ విఫలమవడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లాలోని అన్ని దవాఖానల్లో బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసంతకుమారి మాట్లాడుతూ గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఐఎంఏ)ను రద్దు చేసి దానిస్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ)ని కేంద్రప్రభుత్వం తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్‌ఎంసీ వల్ల వైద్యవృత్తితో సంబంధం లేని వారు కూడా పెత్తనం చెలాయించి ప్రమాణాలు పాటించకుండా వైద్య కళాశాలలకు అనుమతినిచ్చే అవకాశం ఉందన్నారు. దీని ద్వారా డాక్టర్లపై ప్రజల్లో విశ్వాసం, నమ్మకం సన్నగిల్లే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు, ప్రముఖ డాక్టర్లు ఏసీహెచ్ పుల్లారావు, లీలావతి, అరుంధతి, రాజేశ్వరి, గౌరిశ్రీ, అరుణ, వినోద్‌కుమార్, నరహరిశ్రీనివాస్, హేమలత, దైవాదీనం పాల్గొన్నారు.

ఎస్సీ లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఎంపీడీఓ వెంకటాచారి

మోతె : ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందేందుకు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటాచారి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు ఇంటర్వ్యూలో పాల్గొని మాట్లాడారు. ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, మోతె బ్యాంక్ పరిధిలోని లాల్‌తండా, సిరికొండ, విభలాపురం, మోతె, హుస్సేనబాద్, బుర్కచర్ల , రాఘవాపురం, లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో అర్హులను గుర్తించి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు ఝాన్సీశంకర్‌నాయక్, ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గ్రామీణ రోడ్లు

- రెలింగ్‌లేని కల్వర్టులు, మూల మలుపులు
- కనిపించని ప్రమాద సూచికలు
- పట్టించుకోని అధికారులు


వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న ప్రదేశం


కళాశాల ప్రాంతంలో రెలింగ్‌లేని కల్వర్టు

అనంతగిరి : అనంతగిరి మండల రహదారులపై ప్రయాణించే వాహనదారులకు భద్రత కరువైంది. కోదాడ నుంచి అనంతగిరి వరకు ఏడు కిలోమీటర్ల రహదారి ఘాట్‌లను తలపిస్తుంది. ముఖ్యంగా కిట్స్ కళాశాల వద్ద రంగన్న గుడి ప్రాంతంలో ఉన్న మూల మలుపు వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండలం ఏర్పాటైన నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో ఇద్దరు మృత్యువాత పడగా... వాహనాలు అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటనలో పలువురికి గాయలయ్యాయి. ఒక్క ఖానాపురం పరిసర ప్రాంతంలోనే ఐదు ప్రమాదకర మలుపులు ఉండడం వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మూల మలుపుల వద్ద రహదారికి ఇరువైపుల కంప చెట్లు కమ్మేసీ ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. ఈ రహదారి మీదుగా మండలంలోని పలువురు విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ప్రతి రోజు ప్రయాణం చేస్తుంటారు. అదే విధంగా మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ రెవెన్యూ డివిజన్ కోదాడకు అనేక పనుల మీద వస్తూంటారు. ఏ క్షణానం ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెలింగ్ లేని కల్వర్టులు

ఇదిలా ఉంటే రోడ్డు మార్గంలో ఉన్న పలు కల్వర్టులపై రెలింగ్‌లు లేవు. అనురాగ్ కళాశాల పరిధిలోని పంట కాలువపై రెలింగ్ పూర్తిగా ధ్వంసంమైంది. మూల మలుపు ఉండటం, కాలువకు రెలింగ్ లేకపోవడంతో ఏదైన వాహనం అదుపు తప్పితె కాలువలో పడే పరిస్థితి ఉంది. అలాగే కోదాడ పెద్ద చెరువు అలుగునీరు ప్రవహించే బ్రిడ్జి కూడ ప్రమాదకరంగా ఉంది.

కనిపించని ప్రమాద సూచికలు

రహదారి ఇంత ప్రమాదకరంగా ఉన్న ఆర్అండ్‌బీ అధికారులు మండలంలోని రహదారులపై ఎక్కడ కూడ ప్రమాద సూచికలు, సలహా సూచికలు కూడు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. మండలం ఏర్పడి సంవత్సరం అవుతున్నా సూచికలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలకు రైలింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ కోరేందుకు ఆర్అండ్‌బీ అధికారులను సంప్రదించేందుకు ఫోన్‌లో ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.



రోడ్లపై సూచికలు ఏర్పాటు చేయాలి

మా గ్రామ పరిధిలోని మలుపులు ప్రమాదకరంగా మారి పలువురు మృత్యువాత పడుతున్నారు. కల్వర్టులకు రెలింగ్ లేకపోవడంతో వాహనాలు బోల్తా పడే అవకాశం ఉంది. ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే కాలువలకు రైలింగ్‌లను, ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలి.

–కొలిచలం శ్రీనివాసరావు, ఖానాపురం

పాఠశాలకు విద్యార్థి సూర్య ఆర్థిక సాయం

కోదాడ రూరల్ : పట్టణానికి చెందిన చేరుపల్లి వెంకటేశ్వర్ల కుమారుడు సూర్య జన్మదినం సందర్భంగా తాను పొదుపు చేసుకున్న డబ్బుల రూ.5వేలను మండలంలోని రామలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధనసామగ్రి అందజేశాడు. ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం మాట్లాడుతూ చిన్న విద్యార్థి దశలోనే సేవాగుణం కలిగి ఉండటం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, బడుగుల సైదులు, గ్రామపెద్దలు అంజిరెడ్డి, వెంకటరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థి సూర్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

యువత క్రీడల్లో రాణించాలి : మధుసూదన్‌రెడ్డి

మోతె : యువతను క్రీడల్లో రాణించాలని కిసాన్‌మోర్చా మండలాధ్యక్షుడు ముద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరికొండలో యువకులకు ఆట దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలల్లో కూడా ముందుకు సాగలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే వివిధ క్రీడలో చురుకుగా పాల్గొని సిరికొండకు పేరు తేవాలన్నారు. రూ.10వేల విలువ గల ఆట దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, సతీష్‌బాబు, వెంకన్న, వీరభద్రం, రంగయ్య, పురుషోత్తంరెడ్డి, లక్ష్మయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : లక్ష్మీనారాయణ

మునగాల : గ్రామ జ్యోతి కమిటీ సభ్యులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని టీటీటీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 11 నుంచి ఈ నెల 2 వరకు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఖాజాబీ, సైదా, గౌస్, లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.


శిక్షణలో మాట్లాడుతున్న టీటీటీ లక్ష్మీనారాయణ

నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలి : సుగుణకుమారి


కేక్‌కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ సుగుణకుమారి

కోదాడ టౌన్ : విద్యార్థులు నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రిన్సిపాల్ సుగుణకుమారి అన్నారు. పట్టణంలోని సుగుణ జూనియర్ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భరత్‌రావు, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, విశ్వేశ్వరయ్య, దినేష్, కృష్ణ కిషోర్‌రెడ్డి, దశరథ, నరేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వామ్మో వానరాలు!

- గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్న కోతులు
- సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్న ప్రజలు

పాలకవీడు : మండలంలోని పలు గ్రామాల్లో కోతులు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 14 గ్రామపంచాయతీలలో ఇదే ఇబ్బందిని ప్రజలు ఎదుర్కొంటున్నారు. నూతన మండలంగా ఏర్పాటైన పాలకవీడులో గతంలో అటవీభూములు అధికంగా ఉండేవి. కోమటికుంట, గుండ్లపహాడ్, శూన్యపహాడ్, రావిపహాడ్, జాన్‌పహాడ్, దేవ్లతండా, బెట్టెతండా పరిసర గ్రామాల్లో అటవీభూములు ఉండేవి కాలక్రమేనా ఆధునిక యంత్రాలు రావడం పలు గ్రామాల్లో అటవీభూములు ఆక్రమణకు గురికావడం, చెట్లను నరికివేయడం, డీఫారెస్టేషన్ వల్ల అటవీ భూముల్లో ఉండవల్సిన కోతులు పండ్లు ఫలములతో కూడిన ఆహారం, నీరు కొరకు, సమీప గ్రామాల్లోకి వందలాది కోతులు గుంపులు గుంపులుగా వచ్చి చేరుతున్నాయి. దీంతో గ్రామాల్లో ప్రజలు వాటి దాటికి తట్టుకోలేకపోతున్నారు.

కోతుల బీభత్సంతో ఆందోళనలో ప్రజలు

మండలంలోని గుంట్లపాలెం, ఎల్లాపురం, గుండ్లపహాడ్ గ్రామాల్లో వానరాల తాకిడి ఎక్కువగా ఉంది. వానరా లు గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో పలు గ్రామాల్లో బత్తాయి, మామిడి తోటలను సైతం తీసి వేస్తున్నారు. ఇంట్లో పెరటి మెక్కలను కూడా కాపాడుకోలేక అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో రేకుల ఇండ్లను సైతం కోతులు ధ్వంసం చేస్తున్నాయి. ఇక రైతుల పరిస్థితి అధ్వానంగా ఉంది. నారు పోసిన నాటి నుంచి పంట చేతికి వచ్చే వరకు కోతుల బాధపడలేక వాటిని కాపాడలేక రైతులు చాలా మంది కౌలు కు ఇస్తున్నామని వాపోతున్నారు. ఇంట్లో వస్తువులను సై తం కోతులు ఎత్తుకొని పోతున్నాయని వాటిని అదిలించే క్రమంలో పలువురు గాయాల పాలయ్యారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గుడుగుంట్లపాలెంలో నారుమళ్లల్లో కోతులు


కోతుల బెడద తప్పించడానికి కొండ ముచ్చును వీధుల్లో తిప్పుతున్న యువకులు

గుండ్లపహాడ్‌లో కొండముచ్చు కొనుగోలు

గుండ్లపహాడ్‌లో కోతుల బాధను తట్టుకోలేక ప్రజలు తమ స్వంత డబ్బును వెచ్చించి కొండముచ్చును కొనుగో లు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కొండముచ్చును పలు వీధుల్లో తిప్పి తాత్కాలికంగా కోతుల బాధనుంచి తప్పించుకుంటుమన్నామని తెలిపారు. అధికారులు స్పందించి గ్రామాల్లో కోతులను పట్టుకొని అడవుల్లో వదిలి వేయాలని కోరుతున్నారు.

కోతుల బెడదను నివారించాలి



గుడుగుంట్లపాలెంలో కోతుల బెడదను నివారించాలి. కోతులబెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కో తులు పంటలను నాశనం చేస్తున్నాయి. పండ్ల తోటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకొని కోతుల బెడద తప్పించాలి.

– కిష్టపాటి సత్యనారాయణరెడ్డి, గుడుగుంట్లపాలెం


సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో 2018 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనతా గ్యారేజ్ లాంటి సమాజానికి ఉపయోగపడే సినిమాలు నూతన సంవత్సరంలో మరిన్ని తీస్తారని ఆశిస్తున్నామన్నారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పట్టణంలో సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ములకలపల్లి రాంబాబు, పర్వతా శ్రీను, రాంగోపి, శివ, శివతారక్, వెంకీ, వేణుగోపాల్, వెంకన్న పాల్గొన్నారు.

మిరప పంటను పరిశీలించిన ఉద్యానవన అధికారి

చింతలపాలెం : మండల పరిధిలోని తమ్మారం, కిష్టాపురం గ్రామాల్లోని మిరప పంటలను హుజూర్‌నగర్ క్లస్టర్ ఉద్యానవన అధికారి కన్నా జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప పంటలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఆసిస్తున్నాయని వాటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, తామరపురుగులు, పేనుబంకా వంటి పురుగులు మిరప పంటను తీవ్రనష్టం కల్గిస్తాయని అన్నారు. బయో మందులు వాడిన మిరప పంటలో ఈ పురుగులు అధిక శాతంలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన మండల అధికారి బాణాల సతీష్, రైతులు బురాన్‌సాహెబ్, పులిపాటి బ్రహ్మం, షేక్ సైదావళి పాల్గొన్నారు.


మిరప పంటను పరిశీలిస్తున్న జగన్

యువత సమాజ సేవల్లో పాల్గొనాలి : వెంకీ

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : యువత సమాజ సేవల్లో పాల్గొనాలని వెంకీ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలం వెంకీ అన్నారు.

మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పేద ప్రజలకు సహాయ పడడంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో మణికుమార్, లింగయ్య, వీరేందర్, శ్రీకాంత్, వంశీ, నరేష్, విశ్వనాథ్, మహేష్, అంజి, పవన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బంగారు తెలంగాణను సాకారం చేయాలి

- ఎంఈఓ వెంకన్ననాయక్

గరిడేపల్లి : ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చే స్తూ బంగారు తెలంగాణను సాకారం చేయాలని ఎంఈఓ ఎల్.వెంకన్ననాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2018 డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమష్టి ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కొం డా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెండెం రాం బాబు, నాయకులు బిల్లా రామనాథం, బాలు, కేవీ సత్యనారాయణ, రామనర్సయ్య, లక్ష్మయ్య, కీత రామారావు, బాలస్వామి, చంద్రకళ, సువర్ణ పాల్గొన్నారు.


మఠంపల్లి : ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న యతిపతిరావు

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలో టీఎస్‌యూటీఎఫ్, మథర్‌థెరిస్సా సేవా సమితి క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం వల్ల అందరికీ మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకుడు మథర్‌థెరిస్సా సేవా సమితి నాయకులు కలకొండ జయరాజు, సీతారాములు, వెంకటేశ్వర్లు, కోటయ్య, వినోద్, వీరస్వామి, శ్రీను, భరత్, గౌతమ్, ప్రమోద్, విద్యాసాగర్, బాలయేసు, తరుణ్, రవి పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆసంఘం జిల్లా కార్యదర్శి చెన్నా సైదులు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు గోవింద్‌శ్రీను, చంద్రశేఖర్, దామోదర్, బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జోహర్ అలాం, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, కమల, స్రవంతి పాల్గొన్నారు.

మఠంపల్లి : గత 70సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై రాజకీయ రహితంగా పోరాడుతున్న ఒక్క ఎస్టీయూ సంఘమేనని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు యతిపతిరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆసంఘం దైనందిని, దినచర్య పుస్తకాలను ఎంపీడీఓ పి. కృష్ణమూర్తితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎన్. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బి. ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పద్మ, నుస్రత్ జవాన్, జి. ఇందిరమ్మ, ఎం. అన్నపూర్ణ, సీవీ రావు, మస్తాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ధనమూర్తి

ప్రతీ కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

- సర్పంచ్ ధనమూర్తి

పాలకవీడు : మండలంలోని సజ్జాపురంలో ప్రతీ కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచ్ గుర్రం ధనమూర్తి గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛతను పాటించాలంటే ప్రత ఒక్కరూ మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకోవాలని, రానున్న వేసవిలో నీటి ఎద్దడి పరిస్థితులు తట్టుకోవాలంటే గ్రామంలో ఇంటింటా ఇకుండు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తక్కువ ఖర్చుతో పంచాయతీ అభివృద్ధి, పలు ధీమాటిక్ అంశాలపై వార్డు సభ్యులకు, అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, జ్యోతి, వార్డు సభ్యులు, ఆశవర్కర్లు, సమభావన సంఘం మహిళలు పాల్గొన్నారు.

కళాకారులకు ఐడీ కార్డులు ఇవ్వాలి

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : కళాకారులకు ఐడీ కార్డులు, వృద్ధ కళాకారులకు పింఛన్లు ఇవ్వాలని అభ్యుదయ సాంస్కృతిక మండలి అధ్యక్షుడు ఎస్‌కె జాన్‌సైదా అన్నారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాల్లో కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాకారులకు బస్‌పాస్‌లు ఇవ్వాలన్నారు. సమావేశంలో వేముల వెంకటేశ్వర్లు, రాములు, రామయ్య, మురళీ, సైదులు, నరేష్, సతీష్, గురవయ్య పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘ సమావేశాన్ని జయప్రదం చేయాలి

మేళ్లచెర్వు : ఫిబ్రవరి 18,19,20 తేదీల్లో మేళ్లచెర్వులో జరుగనున్న సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు ఈనెల 4న చింతలపాలెంలో జరుగనున్న ఆహ్వాన సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ కోరారు. ఈ విషయమై మంగళవారం మండల కేంద్రంలో చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి ఉస్తేల సృజన, నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, సోమగాని మల్లయ్య, అమరబోయిన శ్రీనివాస్, జియాలుద్దీన్, తోకల సైదులు, గంధం చంద్రయ్య, భూకర్ణ, కోటిరెడ్డి, అంకూర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

నేరేడుచర్ల : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేయడానికి అందరూ సిద్ధం కా వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అరిబండి భవన్ లో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మా ట్లాడారు. సమావేశంలో వాస సంపత్, కొదమగుండ్ల నగేష్, శ్రీను, వరలక్ష్మి, నాగేశ్వర్‌రావు, తిరపతయ్య పాల్గొన్నారు.

జువారి పరిశ్రమలో నూతన సంవత్సర వేడుకలు

చింతలపాలెం : మండల పరిధిలోని దొండపాడులోని జువారి పరిశ్రమలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ జువారి పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఇలాంటి నూతన సంవత్సర వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేకును కట్‌చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జీఎంహెచ్‌ఆర్ ఫణికుమార్, భద్రతా మేనేజర్ కరిముల్లా, యూనియన్ అధ్యక్షుడు ఏ.వీ. రంగారెడ్డి, కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి, పరిశ్రమ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


జువారి పరిశ్రమలో నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

కోదాడ

ntnews.com ntsuryapet.com

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంపీపీ

చిలుకూరు : పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు అన్నారు. మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని నిర్మించిన మరుగుదొడ్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పాఠశాలలో ఎంతో కాలంగా మరుగుదొడ్ల సమస్య ఉండంతో రూ.2లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెమిడాల జయసుధ, ఈఓఆర్డీ ఇ సాక్‌హుస్సేన్, ఎంపీటీసీ మాతంగి వెంకటరమణ, ఏపీఓ నాగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ పాల్గొన్నారు.



మరుగుదొడ్డిని ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగేంద్రబాబు

గ్రంథాలయానికి ఎల్ ఈడీ లైట్ల బహూకరణ


మండలకేంద్రంలోని బాపూజీశాఖా గ్రంథాలయానికి సూర్యాపేటకు చెందిన ఏ.సీ ఎల్ఈడీ కంపెనీ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైటును మంగళవారం బహూకరించారు. వాటిని స్థానిక ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు రూ.2500లు విలువ చేసే లైటును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాలకు వెలుగునిచ్చే గ్రంథాలయానికి లైటును బహూకరించినందుకు వారిని అభినందిచారు. ఈ సందర్భంగా తాను కూడా ఒక లైటును బహూకరిస్తున్నట్లుగా సభాముఖంగా తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయకమిటీ అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, గ్రంథాల చైర్మన్ శ్రీకాకోళ్లబ్రహ్మం, వైస్ చైర్మన్ అంబాల వెంకటేశ్వర్లు, మేకపోతుల శ్రీనివాస్, యడవెల్లి పుల్లారావు, కొండా వెంకన్న, సాయి, అమరగాని కాశయ్య, గ్రంథాలయ అధికారి మండవ వీరాస్వామి పాల్గొన్నారు.



ఎల్ఈడీ లైటును గ్రంథాలయ అధికారులకు అందజేస్తున్న ఎంపీపీ నాగేంద్రబాబు

సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన శశిధర్‌రెడ్డి

కోదాడ, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్ ప్రగతి భవన్‌లో కలిసి మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. సమయం ఉన్నప్పుడు కోదాడ రావాలని ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరినట్లు తెలిపారు.



సీఎం కేసీఆర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి : ఉపేందర్



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి

అనంతగిరి : ఈ నెల 28న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూపర్‌వైజర్ ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశవర్కలకు పల్స్‌పోలియో కార్యచరణపై హెల్త్‌అసిస్టెంట్ కృష్ణమూర్తితో కలిసి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాలలో లోపు వయసున్న చిన్నారుల జాబితాను ఆశ కార్యకర్తలు సిద్ధం చేయాలన్నారు. గ్రామంలో నివసిస్తున్న పిల్లలతో పాటు సంచార జాతుల వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయాలన్నారు. శిక్షణలో సీహెచ్‌ఓ వెంకమ్మ, సూపర్‌వైజర్ రేణుక, ఫార్మసిస్టు శైలజ, ల్యాబ్ టెక్నిషియన్ మహేష్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి'



కలెక్టర్‌తో మాట్లాడుతున్న సర్పంచులు

కోదాడ రూరల్ :గ్రామాలాభివృద్ధికి సీఎం కేసీఆర్ మంజూరు చేయనున్న పంచాయతీల అభివృద్ధి నిధులు గ్రామ పంచాయతీలకు నేరుగా వర్తింపజేయాలని కోదాడ, అనంతగిరి మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంపెట రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో రెండు మండలాల సర్పంచ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం స్థానిక ఎంపీడీఓకు, కలెక్టర్‌నుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండలాల సర్పంచులు పాల్గొన్నారు.

యాగశాలపైకప్ప నిర్మాణానికి విరాళం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో యాగశాలపైకప్పు నిర్మాణానికి మునగాలకు చెందిన దాత మందలపు సాంబశివరావు, సంధ్యారాణి, సాయికృష్ణ, ప్రసన్నలక్ష్మి మంగళవారం రూ.1.10లక్షలు ఆలయ కమిటీ వారికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దేవినేని సుబ్బమ్మ, సాంబయ్య, మందలపు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెనుగొండ చలపతి, గంధం అంజయ్య, పీవీడీ ప్రసాద్, వల్లోజు రామలింగయ్య, వల్లోజు వసంతకుమార్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి : జడ్జి శ్రీదేవి

కోదాడ టౌన్ : లాయర్లు వృత్తి లో నైపుణ్యం పెంపొందిచుకోవాలని జడ్జి శ్రీదేవి అన్నారు. స్థానిక కోర్టు ఆవరణంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో న్యాయవాదులు కేసులు పరిష్కరించడంతో పాటు, కేసుల పెండెన్సిని తగ్గించాలన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యశ్వంత్, వెంకటేశ్వర్లు, రహీం, ఉయ్యాల నర్సయ్య, రాధకృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, నర్సింహారావు, హనుమంతరావు, నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, కేఎల్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీదేవి

'యువతను ప్రోత్సహించిన వ్యక్తి ఖాజాబాయ్'



ఖాజాబాయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ టౌన్ : యువతను ప్రోత్సహించిన వ్యక్తి కబడ్డీ క్రీడాకారుడు ఖాజాబాయ్ అని పలువురు నాయకులు కొనియాడారు. పట్టణంలోని 13వ వార్డులో ఖాజాబాయ్ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కబడ్డీ కోచ్ గా ఉండి యువతను క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించారని కొనియడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కేబీ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌కే ఖాజా, మహబూబ్‌జాని, నయీం, షఫీ, సైదిబాబు, ఖాజాగౌడ్, బషీర్, బాగ్దద్, కుక్కడపు ప్రసాద్, రంగయ్య, ముస్తాఫా, కొండలు, రహీం, శోభన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల : టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జి లక్ష్మణ్‌మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎం సుందర్‌రావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, వాణి పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం : పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు మంగళవారం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ఖలీల్ హమ్మద్, పిన్ని మధు, బత్తిని శ్రీనివాస్, గోపిరె డ్డి, ధనమూర్తి, నాగేశ్వరరావు, సంధ్యారాణి, శివకుమారి, రామానాయక్, శ్రీధర్‌రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ టీఎస్ నాయకులు

సంక్షిప్తంగా...

- **కోదాడ రూరల్ :** పట్టణ పరిధిలోని అయ్యప్ప ఆలయం, సన్నిధానం ఆశ్రమంలో మంగళవారం దాతల సహకారం తో మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలను నిర్వహకులు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో దాతలు ఆవులయ్య, వారి మిత్రబృదం, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, చంటి, గాలి శ్రీనివాసనాయు డు, బర్మవత్ సీతారాంసింగ్, గురుస్వాములు, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.
- **మునగాల :** ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఆ సం క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నా గరాజు కోరారు. మంగళవారం మండల కేం ద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివిధ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చే శారు. సమావేశంలో నాయకులు మిట్టగణుపుల శ్రీను, వీరబాబు, సతీష్, రమేష్ పాల్గొన్నారు.
- **కోదాడ రూరల్ :** మండల పరిధిలోని తమ్మరబండపాలెం, రెడ్లకుంటలో మంగళవారం పశువర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ఆర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ సూడి పశువులకు ఈ వ్యాధి శోకిన్నట్లయితే పాల దిగుబడి గణనీయంగా పడిపోయేప్రమాద ఉన్నందున పాడి రైతులు పశువులకు వ్యాక్సిన్ వేయించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీ వీరావు, ఎంఎం ఖాన్, శ్రీను, భాస్కర్, పాడి రైతులు పాల్గొన్నారు.
- **కోదాడ రూరల్ :** మండల పరిధిలోని కోమరబండలో మంగళవారం త్రివరణ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లోని చెత్త ను, మురుగు కాల్వాలలోని చెత్తను తొలగించారు.
కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వేముల సోమయ్య, ఉపాధ్యాక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు వీరబాబు, ముత్యాలు, నాగరాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

17. సర్కారియా కమిషన్

✔ కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

✔ 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

✔ నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ట్రాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

✔ ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

✔ లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

✔ కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
1) క్యాబినెట్ మంత్రులు
2) డిప్యూటీ మంత్రులు
3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు

✔ మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

✔ పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

✔ సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

✔ పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
1) ఫిబ్రవరి-మార్చి – బడ్జెట్ సమావేశాలు
2) నవంబర్-డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
3) జూలై-ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

✔ స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

✔ నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

✔ ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

✔ లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

✔ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

✔ దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

✔ న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

✔ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

✔ రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

✔ రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచనాధికారాలు?

1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3) శాసనసభను రద్దుచేయడం
4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

✔ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభా అధికారాలు ఏవేనా రెండు రాయండి.

1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

✔ రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

✔ విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ట్రానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

✔ విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

✔ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

✔ విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ట్రాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
4) 1/12వ వంతు పట్టభద్రులు
5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

✔ జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

✔ ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

✔ ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

✔ అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
ఉదా: అంతరిక్ష యానం.

డ్రమ్‌సీడర్ పొలం సూపర్

- నేరుగా వరి నారు విత్తవచ్చు
- తక్కువ నీరు.. తక్కువ ఖర్చు
- కూలీల కొరత సమస్యకు చెక్
- సరైన పద్ధతులతో అధిక లాభాలు



డ్రమ్‌సీడర్‌తో నేరుగా వరి విత్తే పద్ధతి

డ్రమ్‌సీడర్ సాగుతో అధిక లాభాలు పొందివచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సాగు ద్వారా నీటితో పాటు, కూలీల సమస్యను అధిగమించొచ్చని చెబుతున్నారు. సరైన పద్ధతులు పాటించడంతో అధిక దిగుబడులు పొంది లాభాలు ఆర్జించవచ్చని సూచిస్తున్నారు. డ్రమ్‌సీడర్ ఉపయోగిస్తే సాలుకు సాలుకు నడుమ 20 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 10 సెంటీమీటర్లు, ఎడం ఉండేట్లు విత్తుకోవడానికి వీలవుతుంది. ఇలా చేయడం వల్ల సాళ్ల మధ్య కలుపుతీసే యంత్రాన్ని నడిపి కలుపును భూమిలోకే కలియదున్ని మంచి ఫలితాన్ని పొందవచ్చు.

– మేళ్లచెర్వు/నేరేడుచర్ల

పొలాన్ని 15రోజులు ముందుగానే చదును చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి. విత్తనాలు విత్తడానికి 4రోజులు ముందు మరోసారి పొలాన్ని చదును చేసి ఎగుడు, దిగుడు లేకుండా సమానంగా చేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా కేవలం బురద పదును ఉండే విధంగా చూసుకోవాలి. తదుపరి ఎకరానికి 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఎరువును ఆఖరి దశలో కలిపి దున్నాలి. అనంతరం సిఫారసు చేసిన నత్రజనిని 3భాగాలుగా చేసి విత్తిన 15, 35, 60 రోజులకు వేయాలి. విత్తనం విత్తే 24 గంటల ముందు పొలంలో నీటిని తీసేసి నేలను చిక్కటి బురద పొరగా ఉండేలా చేసుకోవాలి. విత్తనం విత్తే ముందు పొలంలో కాగితపు పొర మందం నీరుండేలా చూసుకోవాలి. ఎకరానికి 12 నుంచి 16 కిలోల వరి విత్తనాలను ఒకరోజు నీటిలో నానబెట్టి మండె కట్టాలి. విత్తనాలను 24 గంటల పాటు నీటిలో నానబెట్టి తర్వాత 24 గంటలు మండెకట్టాలి. విత్తనాల ముక్కులు పగిలి తెల్లగా మొలక కనిపించగానే విత్తుకోవాలి. తర్వాత మూడ్రోజులకొకసారి పొలంలో నీరు పెట్టుకుని తీసేయాలి. ఈ పద్ధతిని 15 రోజుల పాటు పాటించాలి. ఆ తర్వాత మొలక ఎత్తును బట్టి నీరు పొలంలో తగిన మోతాదులో నిల్వ ఉంచుకోవాలి. ఈ పద్ధతిలో ఎకరానికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి.

యంత్రం ఉపయోగించే విధానం..

మొలకెత్తిన విత్తనాలను 2/3 వంతు డ్రమ్ములో నింపాలి. డ్రమ్ మూతను మూసి లాక్ చేయాలి. డ్రమ్ సీడర్‌ను సాధారణంగా మనిషి నడిచే వేగంతో పొలంలో ఒక అంచు నుంచి సమానంగా లాగాలి. డ్రమ్‌సీడర్ రెండో గాడిని కొలమానంగా నిర్ణయించుకుని రెండోసారి డ్రమ్‌సీడర్ లాగేటప్పుడు మొదటి చక్రం డ్రమ్‌సీడర్ గాడిలో నడిపించాలి. తద్వారా సాళ్లు తేడా లేకుండా వస్తాయి. ఇలా పోవడం వల్ల సాలుకు సాలుకు మధ్య 20 సెంటీమీర్ల ఎడం ఉంటుంది. డ్రమ్సీడర్ రంధ్రాల ద్వారా వచ్చే విత్తనాలు సమానంగా పడుతున్నాయో లేదో అప్పుడప్పుడు పరిశీలించుకోవాలి. డ్రమసీడర్‌లో విత్తన మోతాదు లెవల్ 1/4 వరకు వచ్చినప్పుడు తిరిగి విత్తనాలను నింపాలి.

ప్రయోజనాలు..

కూలీల ఖర్చు ఉండదు. విత్తనాలు సమానంగా విత్తితే మొక్కల సాంద్రత సమానంగా ఉంటుంది. విత్తన మోతాదు 50 శాతం తగ్గుతుంది. పంట 10 రోజుల ముందు పక్వతకు వస్తుంది. ఇద్దరు వ్యక్తులు రోజుకు రెండు ఎకరాలలో విత్తుకోవచ్చు. డ్రమ్ సీడర్‌తో ఖర్చు తక్కువ రావడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు.



డ్రమ్ సీడర్‌లో వరి విత్తనాలు పోస్తున్న దృశ్యం



డ్రమ్ సీడర్ ద్వారా నాటు వేసిన పొలం

డ్రమ్‌సీడర్‌తో లాభాలు అధికం



డ్రమ్‌సీడర్ విధానంలో రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. విత్తనంలో పొదుపు, నారు పెంచడం, నాటడం వంటి ఖర్చులుండవు. ఎకరాకు రూ.2500 నుంచి 3000 వరకు ఆదా అవుతుంది. నీటిని కూడా ఆరుతడుల పద్ధతిలో పెట్టుకోవచ్చు. కోనోవీడర్ ద్వారా కలుపును నివారించవచ్చు. వరి దుబ్బ కూడా అధికంగా పెరుగుతుంది. వరి పంట నాటు పద్ధతి కంటే ముందే కోత దశకు వస్తుంది. కనీసం రెండు నుంచి నాలుగు బస్తాల అధిక దిగుబడి వస్తుంది.

–పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయాధికారి, మేళ్లచెర్వు మండలం, సూర్యాపేట జిల్లా

జై కిసాన్

వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు

- తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి
- పంట మార్పిడి, లాభదాయకం

అతివృష్టి, అనావృష్టి కారణంగా వచ్చే నష్టాలను అధిగమించాలంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు. ప్రతి రైతు వారి ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందులు మోతాదుకు మించి వినియోగించి పెట్టుబడులు పెంచుకుంటున్నారు. పంట మార్పిడి, పెట్టుబడుల విధానాల్లో మార్పు, తగు సూచనలు పాటిస్తే ఏ పంటలోనైనా అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచిస్తున్నారు. వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేసి లాభాలు గడించవచ్చునంటున్నారు.

– కోదాడ టౌన్

ఇటీవల కాలంలో దున్నకుండానే పంటల సాగు (జీరో టిల్లేజి)పద్ధతి రైతుల్లో చాలా ప్రాచుర్యం పొందుతుంది. ఈ పద్ధతిలో వానాకాలం వరి పంట కోసిన తరువాత పొలంలో వరి కొయ్యకాళ్ల పైనే దున్నకుండానే పదును, అదును చూసుకొని మొక్కజొన్న విత్తనాలు నేరుగా విత్తుకోవాలి. ఈవిధానంలో రైతులకు ఎకరాకు రూ.1400 వరకు దున్నకం ఖర్చులు అదా అవడమే కాకుండా నెల రోజుల పంటకాలం కలిసోస్తుంది. దీంతో పాటు నీటిని ఆదా చేయవచ్చు. ఒక ఎకరం వరి పంట పండించే నీటితో రెండున్నర ఎకరాలు మొక్కజొన్న పండించవచ్చు.



మొక్కజొన్న సాగులో పాటించాల్సిన పద్ధతులు..

- మొక్కజొన్నను నవంబర్, డిసెంబర్ నెలల అనంతరం (వరికొతల తర్వాత) విత్తుకోవాలి.
- వరికోసిన తరువాత నేలలో తగినంత తేమ లేకపోతే ఒక తేలిక పాటి తడి ఇచ్చి మొక్కజొన్న విత్తనాలను విత్తుకోవాలి.
- తాడును ఉపమోగించి కానీ లేదా విత్తనం వేసే యంత్రంతో గానీ వరుసకు వరుసకు మధ్య 75 లేదా 60 సెంటీమీటర్లు మొక్కకు మొక్కకు మధ్య 20 లేదా 25 సెం.మీ. ఉండే విధంగా విత్తుకోవాలి.
- వరి మాగాణుల్లో కలుపు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు ఎకరాకు 1.0 కిలోల అట్రజన్ 50 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిసేలా పిచికారీ చేయాలి.
- వరి దుబ్బులు చిగురు వేయకుండా పారాక్వాట్ 1.0 లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తే ముందు లేదా విత్తిన వెంటనే పిచికారీ చేయాలి. సగం మోతాదు అట్రజన్ +సగం మోతాదు పారాక్వాట్ కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- మిగతా యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా ఎరువులు, సస్యరక్షణ సాధారణ రబీ మొక్కజొన్న పంటకు ఆచరించినట్లుగానే వరి మాగాణుల్లో సాగు చేసిన మొక్కజొన్నకు వాడాలి.

పంట కోత దశ

పంట కొతకు వచ్చినపుడు కంకులు లేదా బుట్టలపై పొరలు ఎండినట్లు కనిపిస్తాయి. బాగా ఎండిన కండెలు మొక్కలపై కిందికి వేలాడుతూ కనిపిస్తాయి. కండెలలోని గింజలను వేలి గోరుతో నొక్కినపుడు చాలా గట్టిగా ఉండి నొక్కులు ఏర్పడవు. అంతేకాకుండా బుట్టలోని గింజలను తీసి అడుగుబాగం పరీక్షిస్తే (కొన్ని రకాలకు) ఒక నల్లని చార ఉండటం గమనించవచ్చు. ఈ దశలో గింజలో సుమారుగా 25-30 శాతం తేమ ఉంటుంది. కండెలను మొక్కల నుంచి వేరు చేసి గింజలలో తేమ శాతం12-15 వచ్చేవరకు 3-4 రోజులు ఎండలో బాగా ఆరబెట్టాలి.

పేలాల రకం వేసినపుడు గింజలో 30-35శాతం తేమ ఉండినప్పుడే కండెలు కోసి ఎండలో ఆరబెట్టాలి. ఎండలో ఆరబెడితే సరైన పేలాలుగా మారక గింజ పగిలి నాణ్యత తగ్గుతుంది. తీపి రకం వేసినపుడు గింజ పాలుపోసుకునే దశలో కండెలు కోసుకోవాలి. బేబీకార్న్ కొరకు పీచు వచ్చిన 1లేదా 2 రోజుల్లో కోసుకోవాలి. ఆలస్యం చేస్తే బెండులో పీచు శాతం పెరిగి నాన్యత తగ్గుతుంది. మొక్కజొన్న పశువుల మేత కొరకు వేసినప్పుడు 50శాతం పూత దశలో పైరును కొయ్యాలి. ఈ దశలో కంకులను నూర్పిడి చేసేందుకు (గింజలను బుట్ట నుంచి వేరు చేయుట) ట్రాక్టర్‌తో నడిచే నూర్పిడి యంత్రం లేదా కరెంటుతో నడిచే నూర్పిడి యంత్రాలను ఉపమోగించవచ్చు. నూర్పిడి తరువాత 2-3 రోజులు ఎండలో అరబెట్టి, శుద్ధి చేసి గోనె సంచుల్లో గానీ లేదా పాల్తిన్ సంచుల్లో కానీ భద్రపరిచి చల్లని తక్కువ తేమ గల ప్రాంతాల్లో నిల్వ చేయాలి.

నీరు తక్కువుంటే మొక్కజొన్నే మేలు



నీరు తక్కువగా ఉన్న మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేయడం మేలు. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మద్దతు ధర రూ.1425 ఉంది. ప్రభుత్వం మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై అందజేస్తుంది. ప్రైవేటు హైబ్రీడ్ విత్తనాలు వాడుకొని 5 నుంచి 6 తడులు నీటిని అందించగలిగితే ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు.

– జానీమియా, వ్యవసాయాధికారి. నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా

చైతన్య దివిటీలు

- పల్లె సేవకు 'ఎన్ఎస్ఎస్' వలంటీర్లు
- ఎంజీయూ పరిధిలో 165 యూనిట్లు
- సేవలో తరిస్తున్న 17వేల మందికి పైగా విద్యార్థులు
- మార్చి వరకు ప్రత్యేక శిబిరాలు

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పల్లెబాట పట్టారు. గ్రామీణుల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పించి చైతన్యం నింపేందుకు సిద్ధమయ్యారు. స్వయంగా సంఘ సేవలో పాల్గొని గ్రామీణులకు అవగాహన కల్పించనున్నారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు రూపొందించిన ఈ పథకం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ ఏడాది మార్చి వరకు పల్లెల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.

– ఎంజీయూనివర్సిటీ



నల్లగొండ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు(ఫైల్)

విద్యార్థులకు సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ సేవా పథకాన్ని (ఎన్ఎస్ఎస్)1969 సెప్టెంబర్ 24న ప్రారంభించారు. మన రాష్ట్రంలో 1979 నుంచి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థల్లో ఎన్ఎస్ఎస్‌ను అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా 2008-09 నుంచి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ, డీగ్రీ, ఇంటర్మీడియేట్ కోర్సులకు చెందిన 165 కళాశాలల యూనిట్లలోని 17వేల మందికి పైగా విద్యార్థులు 2018 మార్చి వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా పల్లెల్లో సేవలందించనున్నారు. వర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తొలివిడత శీతకాల శిబిరాలు ప్రారంభించారు.

ఎన్ఎస్ఎస్ ఉద్దేశం..

నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ కలం చేతిలో పటుకుని విద్యనభ్యసించే విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతోపాటు వివిధ వర్గాల వ్యక్తులతో మమేకమయ్యే వారికి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో వారం రోజుల పాటు ఉండి సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, పరిష్కారాలు చూపుతారు. అదే విధంగా సమాజంలోని వివిధ అంశాలపై అధ్యయనం, సాంఘిక జీవనం అవవర్చుకోవడంలో కూడా ఎన్ఎస్ఎస్ పాత్ర పోషిస్తుంది.

గ్రామాల దత్తత

ఎంజీయూ పరిధిలోని 165 ఎన్ఎస్ఎస్ యూనిట్లున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రతి యూనిట్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలు అందిస్తాయి. అదే విధంగా శిబిరాల కోసం దత్తుత గ్రామాలు కాకుండా వేరే గ్రామాలను ఎంచుకుని వెళ్తారు. సేవలో భాగంగా ముఖ్యంగా మారుమూల గ్రామాలకు ప్రాధన్యమిచ్చి ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వ పాఠశాలలో వారం రోజులు అక్కడే ఉండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, పారిశుద్ధ్యం, మూఢ నమ్మకాలు, పర్యావరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.



శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటర్లు

ఎన్ఎస్ఎస్ అందించే సేవలు..

- 'స్వచ్ఛభారత్' కార్యక్రమం, నిర్వహణపై అవగాహన.
- హరితహరంతో పాటు వివిధ సంక్షేమే పథకాలపై అవగాహన కల్పించడం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన
- ఇంకుడు గుంతల ఏర్పాటు అవశ్యకత వివరించి అవగాహన కల్పిస్తారు.
- ఆరోగ్య శిబిరాలను నిర్వహించి రక్తదానం చేసే కార్యక్రమాలు చేపడుతారు.
- పర్యావరణానికి విస్తారంగా మొక్కలను యూనిట్ల వారీగా ఎంచుకున్న గ్రామాల్లో నాటి పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- గ్రామాల్లో అక్ష్యరాస్యత పెంచే దిశగా అవగాహన కల్పించి వాటిపై ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తారు.
- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తారు.
- ప్రతి ఎన్ఎస్ఎస్ యూనిట్ అంటే ఎంజీయూ పరిధిలోని 165 యూనిట్లు అదే సంఖ్యలో ఆయా ప్రాంతాల్లో గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి చొరవ తీసుకుని ప్రజల్లో చైతన్యం తెస్తారు.

ప్రతి శిబిరానికి రూ.22,500 కేటాయింపు

ప్రతి ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు శీతాకాల శిబిరాలలో భాగంగా గ్రామాల్లో వారం రోజులు సేవలు అందించేందుకు గాను రూ.22,500 ప్రభుత్వం యూనివర్సిటీ అధీనంతో అందచేస్తుంది. దీంతో పాటు ఏడాది వివిధ కార్యక్రమాల నిర్వహణకు అదనంగా మరో రూ.22వేలను అందిస్తుంది.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవకాశాలు

- ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా పనిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ల కల్పన.
- ప్రభుత్వ నిర్వహించే గణతంత్ర్య, స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యక్రమాల్లోనూ పాల్గొనే అవకాశం లభిస్తుంది.
- ప్రత్యేక శిబిరాలైన సాహస శిక్షణ శిబిరాలకు వెళ్లి సాహస అంశాలపై శిక్షణ పొందడం.
- జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులకు వివిధ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయి.

సామాజిక సేవపై అవగాహన



విద్యార్థులకు సామాజిక సేవపైనా అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. వలంటర్లలో సేవ దృక్పథాన్ని కలిస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చేస్తాం. ఆ దిశగా ఎంజీయూ పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా వలంటీర్లు ఉన్నారు. ఉత్తమ సేవలు అందిస్తుండటంతో గతంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు వచ్చింది. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు జీవన నైపుణ్యాలపై ప్రోత్సహిస్తాం. శిబిరాల్లో ఈ ఏడాది హరితహరం, స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేనున్నారు. ఇప్పటికే 165 యూనిట్ల ప్రోగ్రాం అధికారులకు, వలంటర్లకు సూచనలు పంపాం.

- డాక్టర్ దోమల రమేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, ఎంజీయూ

సమాజ సేవకు ఎన్ఎస్ఎస్ వేదిక



సమాజ సేవ అందించాలనే విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ మంచి వేదిక. ఎన్ఎస్ఎస్‌లో చేరిన విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు వస్తుంది. దీంతో తన తోటి వారికి సేవ చేయాలనే తపన పెరుగుతుంది. ప్రతి కళాశాల యాజమన్యం విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులు పాల్గొని సేవలందించే దిశగా ఎన్ఎస్ఎస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అధ్యాయనం చేయడానికి అవకాశం లభిస్తుంది.

– డాక్టర్ చిలుకూరి రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, నల్లగొండ

తొలి ఉపాధ్యాయురాలు

- నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సావిత్రీబాయి పూలే
- ఆంగ్లేయుల పాలనలో.. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఘనత
- నిమ్నకుల వర్గాలకు, స్త్రీలకు విద్యా ద్వారాలు తెరిచిన ధీరవనిత
- నేడు సావిత్రీబాయి జయంతి

మనదేశపు మెట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. నిరక్షరాస్యతపై, కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన ధీర వనిత. నేటి మహిళలకు ఆమె స్ఫూర్తి. ఆమే సావిత్రీబాయి పూలే. నాడు స్త్రీలను సమాజం హీనంగా చూసేది. అంతే కాదు బాల్య వివాహం, సతీసహగమనం లాంటి వివిధ సామాజిక జాఢ్యాలతో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి భువిపై అరుదెంచిన ధీశాలి ఆమె. విద్య ద్వారా మహిళల్లో సామాజిక చైతన్యంతో పాటు, నిరక్షరాస్యులైన వయోజన స్త్రీల ఇళ్లకు తిరిగి పాఠశాలకు తీసుకెళ్లి విద్యాబుద్ధులు నేర్పించిన సంస్కర్త. ఈమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి. బాలికల విద్య కోసం, అంటరాని కులాల అభ్యున్నతి కోసం, స్త్రీల హక్కుల కోసం అంతులేని పోరాటం చేసిన సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కథనం..

– భానుపురి

మహారాష్ట్రలో పూణా సమీపంలోని సతారా జిల్లా కందాల తాలూకాలోని నయిగావ్‌లో 1831 జనవరి 3న ఖండోజీ, లక్ష్మీబాయ్ దంపతులకు మొదటి సంతానంగా సావిత్రీబాయి జన్మించింది. మాలి అనే వెనుకబడిన కుటుంబంలో ఆమె జన్మించింది. ఆమెకు ముగ్గురు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ఆమెకు 9వ ఏటే జ్యోతిరావుపూలేతో వివాహం కుదిరింది. అప్పుడు పూలే వయసు 13 ఏళ్లు. సావిత్రి బాయ్ తల్లి తను చిన్నగా ఉన్నప్పుడే మరణించింది. 1847లో నిర్మల్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి పట్టా పొందింది. 1848 జనవరి 1తేదీన తొలి ఉపాధ్యాయురాలిగా దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపజేసుకుంది. 1890 నవంబర్ 28న తన భర్త పూలే మరణం తనను కుంగదీసింది. సత్యశోధక్ సమాజ్ సంస్థ సేవల్లో భాగంగా ఆమె 1897లో ప్లేగు ప్రబలిన ప్రాంతాల్లో రోగులకు అహర్నిశలు సేవలు చేసింది. చివరకు ఆమె అనారోగ్యానికి గురై 1897 మార్చి 10 తేదీన తుది శ్వాస విడిచింది.

వివాహం.. విద్యాభ్యాసం..

మహాత్మ జ్యోతిరావు పూలేతో 1840లో వివహం జరిగింది. భర్త వద్ద రాయడం, చదవడం నేర్చుకొని పాఠాల బోధన పద్ధతులను, బోధించే సమయంలో పాటించాల్సిన మెళకువలు నేర్చుకొని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఆనాడే చేరింది. 1848వ సంవత్సరంలో మైనార్టీ, షెడ్యూల్ తెగల పిల్లలకు అనేక ప్రాథమిక పాఠశాలలను పూణే లోనే స్థాపించారు. దళితుల్ని ముట్టుకోవడమే అంటరానితనంగా భావించే వారిలో మార్పు తీసుకోవరాడానికి ఆమె విద్యాబోధన ఆ రోజుల్లో ఎంతగానో దోహదపడింది. నూతన అలోచనలు, సాంఘిక, సాంస్కృతిక విలువలతో కూడిన విద్య సమాజానకి అవసరమని ఆమె అ నాడే విశ్వసించింది. మహిళా కార్మిక యూనయన్ స్థాపించి అనేక మంది మహిళలకు వారి సమర్థతలను, స్థోమతను బట్టి ఉపాధి మార్గాలు చూపెట్టింది. వారికి అనేక రకాలుగా జీవన భృతిని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. గ్రేట్ సావిత్రీ బాయ్ పూలే అని పలువురు ప్రముఖుల చేత కితాబు పొందింది.



మహిళామండలి స్థాపన

మహిళల్లో చైతన్యం, మానవ హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక రుగ్మతలపై ప్రజలను అనేక రకాలగా సావిత్రీబాయి జాగరూకులను చేసింది. ముంబై, పుణేలో క్షౌర వృత్తిదారులతో సమ్మెలు చేయించి వారిలో ఐక్యతాభావాన్ని నెలకొల్పింది. అప్పటికే తన భర్త జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షను రూపుమాపడానికి సామాజిక ఉద్యమానికి నడుం కట్టిండు.

1876-1898 మధ్య కాలంలో తన భర్త తో కలిసి సావిత్రీబాయి ఈ సామాజిక ఉద్యమంలో చురుకగా పాల్పంచుకుంది. ఈ ఉద్యమంలో బాగంగా వారు అనేక ప్రాంతాల్లో ఉచిత భోజన సదుపాయాన్ని వివిధ మారుమూల ప్రాంతాల్లో అందించడంలో సఫలికృతులయ్యారు.

ధీరత్వానికి ప్రతీక..

సావిత్రీబాయి ఏ పని చేపట్టినా దాన్ని తుదకంటూ నేరవేర్చే వరకు పట్టు విడిచేది కాదు. అలాంటి పోరాటపటిమ, స్ఫూర్తిని తన భర్త జ్యోతిరావు పూలే నుంచే పొందిందనడంలో అతిశయోక్తి లేదు. పాఠశాలలో బోధించటానికి వెళ్లినపుడు కొందరు సావిత్రీబాయిపై రాళ్ల దాడి చేశారు. కొన్నిసార్లు ముఖంపై ఉమ్మేసి అనేక రకాలుగా వేధించేవారు. ఇలా ఎన్నో సార్లు వేధించినా వెరవకుండా పేదల జీవితాల్లో అక్షరజ్యోతిని వెలిగించాలని సంకల్పించుకున్న పట్టుదలతో ముందుకు సాగేది సావిత్రీ బాయ్.

డ్రమ్‌సీడర్ పొలం సూపర్

- నేరుగా వరి నారు విత్తవచ్చు
- తక్కువ నీరు.. తక్కువ ఖర్చు
- కూలీల కొరత సమస్యకు చెక్
- సరైన పద్ధతులతో అధిక లాభాలు


డ్రమ్‌సీడర్‌తో నేరుగా వరి విత్తే పద్ధతి

డ్రమ్‌సీడర్ సాగుతో అధిక లాభాలు పొందివచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సాగు ద్వారా నీటితో పాటు, కూలీల సమస్యను అధిగమించొచ్చని చెబుతున్నారు. సరైన పద్ధతులు పాటించడంతో అధిక దిగుబడులు పొంది లాభాలు ఆర్జించవచ్చని సూచిస్తున్నారు. డ్రమ్‌సీడర్ ఉపయోగిస్తే సాలుకు సాలుకు నడుమ 20 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 10 సెంటీమీటర్లు, ఎడం ఉండేట్లు విత్తుకోవడానికి వీలవుతుంది. ఇలా చేయడం వల్ల సాళ్ల మధ్య కలుపుతీసే యంత్రాన్ని నడిపి కలుపును భూమిలోకే కలియదున్ని మంచి ఫలితాన్ని పొందవచ్చు.

– మేళ్లచెర్వు/నేరేడుచర్ల

పొలాన్ని 15రోజులు ముందుగానే చదును చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి. విత్తనాలు విత్తడానికి 4రోజులు ముందు మరోసారి పొలాన్ని చదును చేసి ఎగుడు, దిగుడు లేకుండా సమానంగా చేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా కేవలం బురద పదును ఉండే విధంగా చూసుకోవాలి. తదుపరి ఎకరానికి 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఎరువును ఆఖరి దశలో కలిపి దున్నాలి. అనంతరం సిఫారసు చేసిన నత్రజనిని 3భాగాలుగా చేసి విత్తిన 15, 35, 60 రోజులకు వేయాలి. విత్తనం విత్తే 24 గంటల ముందు పొలంలో నీటిని తీసేసి నేలను చిక్కటి బురద పొరగా ఉండేలా చేసుకోవాలి. విత్తనం విత్తే ముందు పొలంలో కాగితపు పొర మందం నీరుండేలా చూసుకోవాలి. ఎకరానికి 12 నుంచి 16 కిలోల వరి విత్తనాలను ఒకరోజు నీటిలో నానబెట్టి మండె కట్టాలి. విత్తనాలను 24 గంటల పాటు నీటిలో నానబెట్టి తర్వాత 24 గంటలు మండెకట్టాలి. విత్తనాల ముక్కులు పగిలి తెల్లగా మొలక కనిపించగానే విత్తుకోవాలి. తర్వాత మూడ్రోజులకొకసారి పొలంలో నీరు పెట్టుకుని తీసేయాలి. ఈ పద్ధతిని 15 రోజుల పాటు పాటించాలి. ఆ తర్వాత మొలక ఎత్తను బట్టి నీరు పొలంలో తగిన మోతాదులో నిల్వ ఉంచుకోవాలి. ఈ పద్ధతిలో ఎకరానికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి.

యంత్రం ఉపయోగించే విధానం..

మొలకెత్తిన విత్తనాలను 2/3 వంతు డ్రమ్ములో నింపాలి. డ్రమ్ మూతను మూసి లాక్ చేయాలి. డ్రమ్ సీడర్‌ను సాధారణంగా మనిషి నడిచే వేగంతో పొలంలో ఒక అంచు నుంచి సమానంగా లాగాలి. డ్రమ్‌సీడర్ రెండో గాడిని కొలమానంగా నిర్ణయించుకుని రెండోసారి డ్రమ్‌సీడర్ లాగేటప్పుడు మొదటి చక్రం డ్రమ్‌సీడర్ గాడిలో నడిపించాలి. తద్వారా సాళ్లు తేడా లేకుండా వస్తాయి. ఇలా పోవడం వల్ల సాలుకు సాలుకు మధ్య 20 సెంటీమీర్ల ఎడం ఉంటుంది. డ్రమ్‌సీడర్ రంధ్రాల ద్వారా వచ్చే విత్తనాలు సమానంగా పడుతున్నాయో లేదో అప్పుడప్పుడు పరిశీలించుకోవాలి. డ్రమసీడర్‌లో విత్తన మోతాదు లెవల్ 1/4 వరకు వచ్చినప్పుడు తిరిగి విత్తనాలను నింపాలి.


డ్రమ్ సీడర్‌లో వరి విత్తనాలు పోస్తున్న దృశ్యం

ప్రయోజనాలు..

కూలీల ఖర్చు ఉండదు. విత్తనాలు సమానంగా విత్తితే మొక్కల సాంద్రత సమానంగా ఉంటుంది. విత్తన మోతాదు 50 శాతం తగ్గుతుంది. పంట 10 రోజుల ముందు పక్వతకు వస్తుంది. ఇద్దరు వ్యక్తులు రోజుకు రెండు ఎకరాలలో విత్తుకోవచ్చు. డ్రమ్ సీడర్‌తో ఖర్చు తక్కువ రావడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు.


డ్రమ్ సీడర్ ద్వారా నాటు వేసిన పొలం

డ్రమ్‌సీడర్‌తో లాభాలు అధికం



డ్రమ్‌సీడర్ విధానంలో రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. విత్తనంలో పొదుపు, నారు పెంచడం, నాటడం వంటి ఖర్చులుండవు. ఎకరాకు రూ.2500 నుంచి 3000 వరకు ఆదా అవుతుంది. నీటిని కూడా ఆరుతడుల పద్ధతిలో పెట్టుకోవచ్చు. కోనోవీడర్ ద్వారా కలుపును నివారించవచ్చు. వరి దుబ్బు కూడా అధికంగా పెరుగుతుంది. వరి పంట నాటు పద్ధతి కంటే ముందే కోత దశకు వస్తుంది. కనీసం రెండు నుంచి నాలుగు బస్తాల అధిక దిగుబడి వస్తుంది.

–పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయాధికారి, మేళ్లచెర్వు మండలం, సూర్యాపేట జిల్లా

జై కిసాన్

వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు

- తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి
- పంట మార్పిడి, లాభదాయకం

అతివృష్టి, అనావృష్టి కారణంగా వచ్చే నష్టాలను అధిగమించాలంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు. ప్రతి రైతు వారి ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందులు మోతాదుకు మించి వినియోగించి పెట్టుబడులు పెంచుకుంటున్నారు. పంట మార్పిడి, పెట్టుబడుల విధానాల్లో మార్పు, తగు సూచనలు పాటిస్తే ఏ పంటలోనైనా అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచిస్తున్నారు. వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేసి లాభాలు గడించవచ్చునంటున్నారు.

– కోదాడ టౌన్

ఇటీవల కాలంలో దున్నకుండానే పంటల సాగు (జీరో టిల్లేజి)పద్ధతి రైతుల్లో చాలా ప్రాచుర్యం పొందుతుంది. ఈ పద్ధతిలో వానాకాలం వరి పంట కోసిన తరువాత పొలంలో వరి కొయ్యకాళ్ల పైనే దున్నకుండానే పదును, అదును చూసుకొని మొక్కజొన్న విత్తనాలు నేరుగా విత్తుకోవాలి. ఈవిధానంలో రైతులకు ఎకరాకు రూ.1400 వరకు దున్నకం ఖర్చులు అదా అవడమే కాకుండా నెల రోజుల పంటకాలం కలిసోస్తుంది. దీంతో పాటు నీటిని ఆదా చేయవచ్చు. ఒక ఎకరం వరి పంట పండించే నీటితో రెండున్నర ఎకరాలు మొక్కజొన్న పండించవచ్చు.



మొక్కజొన్న సాగులో పాటించాల్సిన పద్ధతులు..

- మొక్కజొన్నను నవంబర్, డిసెంబర్ నెలల అనంతరం (వరికొతల తర్వాత) విత్తుకోవాలి.
- వరికోసిన తరువాత నేలలో తగినంత తేమ లేకపోతే ఒక తేలిక పాటి తడి ఇచ్చి మొక్కజొన్న విత్తనాలను విత్తుకోవాలి.
- తాడును ఉపమోగించి కానీ లేదా విత్తనం వేసే యంత్రంతో గానీ వరుసకు వరుసకు మధ్య 75 లేదా 60 సెంటీమీటర్లు మొక్కకు మొక్కకు మధ్య 20 లేదా 25 సెం.మీ. ఉండే విధంగా విత్తుకోవాలి.
- వరి మాగాణుల్లో కలుపు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు ఎకరాకు 1.0 కిలోల అట్రజన్ 50 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిసేలా పిచికారీ చేయాలి.
- వరి దుబ్బులు చిగురు వేయకుండా పారాక్వాట్ 1.0 లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తే ముందు లేదా విత్తిన వెంటనే పిచికారీ చేయాలి. సగం మోతాదు అట్రజన్ +సగం మోతాదు పారాక్వాట్ కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- మిగతా యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా ఎరువులు, సస్యరక్షణ సాధారణ రబీ మొక్కజొన్న పంటకు ఆచరించినట్లుగానే వరి మాగాణుల్లో సాగు చేసిన మొక్కజొన్నకు వాడాలి.

పంట కోత దశ

పంట కొతకు వచ్చినపుడు కంకులు లేదా బుట్టలపై పొరలు ఎండినట్లు కనిపిస్తాయి. బాగా ఎండిన కండెలు మొక్కలపై కిందికి వేలాడుతూ కనిపిస్తాయి. కండెలలోని గింజలను వేలి గోరుతో నొక్కినపుడు చాలా గట్టిగా ఉండి నొక్కులు ఏర్పడవు. అంతేకాకుండా బుట్టలోని గింజలను తీసి అడుగుబాగం పరీక్షిస్తే (కొన్ని రకాలకు) ఒక నల్లని చార ఉండటం గమనించవచ్చు. ఈ దశలో గింజలో సుమారుగా 25-30 శాతం తేమ ఉంటుంది. కండెలను మొక్కల నుంచి వేరు చేసి గింజలలో తేమ శాతం12-15 వచ్చేవరకు 3-4 రోజులు ఎండలో బాగా ఆరబెట్టాలి.

పేలాల రకం వేసినపుడు గింజలో 30-35శాతం తేమ ఉండినప్పుడే కండెలు కోసి ఎండలో ఆరబెట్టాలి. ఎండలో ఆరబెడితే సరైన పేలాలుగా మారక గింజ పగిలి నాణ్యత తగ్గుతుంది. తీపి రకం వేసినపుడు గింజ పాలుపోసుకునే దశలో కండెలు కోసుకోవాలి. బేబీకార్న్ కొరకు పీచు వచ్చిన 1లేదా 2 రోజుల్లో కోసుకోవాలి. ఆలస్యం చేస్తే బెండులో పీచు శాతం పెరిగి నాన్యత తగ్గుతుంది. మొక్కజొన్న పశువుల మేత కొరకు వేసినప్పుడు 50శాతం పూత దశలో పైరును కొయ్యాలి. ఈ దశలో కంకులను నూర్పిడి చేసేందుకు (గింజలను బుట్ట నుంచి వేరు చేయుట) ట్రాక్టర్‌తో నడిచే నూర్పిడి యంత్రం లేదా కరెంటుతో నడిచే నూర్పిడి యంత్రాలను ఉపమోగించవచ్చు. నూర్పిడి తరువాత 2-3 రోజులు ఎండలో అరబెట్టి, శుద్ధి చేసి గోనె సంచుల్లో గానీ లేదా పాల్తిన్ సంచుల్లో కానీ భద్రపరిచి చల్లని తక్కువ తేమ గల ప్రాంతాల్లో నిల్వ చేయాలి.

నీరు తక్కువుంటే మొక్కజొన్నే మేలు



నీరు తక్కువగా ఉన్న మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేయడం మేలు. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మద్దతు ధర రూ.1425 ఉంది. ప్రభుత్వం మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై అందజేస్తుంది. ప్రైవేటు హైబ్రీడ్ విత్తనాలు వాడుకొని 5 నుంచి 6 తడులు నీటిని అందించగలిగితే ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు.

– జానీమియా, వ్యవసాయాధికారి. నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా

చైతన్య దివిటీలు

- పల్లె సేవకు 'ఎన్‌ఎస్‌ఎస్' వలంటీర్లు
- ఎంజీయూ పరిధిలో 165 యూనిట్లు
- సేవలో తరిస్తున్న 17వేల మందికి పైగా విద్యార్థులు
- మార్చి వరకు ప్రత్యేక శిబిరాలు

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పల్లెబాట పట్టారు. గ్రామీణుల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పించి చైతన్యం నింపేందుకు సిద్ధమయ్యారు. స్వయంగా సంఘ సేవలో పాల్గొని గ్రామీణులకు అవగాహన కల్పించనున్నారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు రూపొందించిన ఈ పథకం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ ఏడాది మార్చి వరకు పల్లెల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.

– ఎంజీయూనివర్సిటీ


నల్లగొండ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు(ఫైల్)

విద్యార్థులకు సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ సేవా పథకాన్ని (ఎన్ఎస్ఎస్)1969 సెప్టెంబర్ 24న ప్రారంభించారు. మన రాష్ట్రంలో 1979 నుంచి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థల్లో ఎన్ఎస్ఎస్‌ను అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా 2008-09 నుంచి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ, డీగ్రీ, ఇంటర్మీడియేట్ కోర్సులకు చెందిన 165 కళాశాలల యూనిట్లలోని 17వేల మందికి పైగా విద్యార్థులు 2018 మార్చి వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా పల్లెల్లో సేవలందించనున్నారు. వర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తొలివిడత శీతకాల శిబిరాలు ప్రారంభించారు.

ఎన్ఎస్ఎస్ ఉద్దేశం..

నిత్యం పుస్తకాలతో కూస్తీపడుతూ కలం చేతిలో పటుకుని విద్యనభ్యసించే విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతోపాటు వివిధ వర్గాల వ్యక్తులతో మమేకమయ్యే వారికి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో వారం రోజుల పాటు ఉండి సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, పరిష్కారాలు చూపుతారు. అదే విధంగా సమాజంలోని వివిధ అంశాలపై అధ్యయనం, సాంఘిక జీవనం అవవర్చుకోవడంలో కూడా ఎన్ఎస్ఎస్ పాత్ర పోషిస్తుంది.

గ్రామాల దత్తత

ఎంజీయూ పరిధిలోని 165 ఎన్ఎస్ఎస్ యూనిట్లున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రతి యూనిట్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలు అందిస్తాయి. అదే విధంగా శిబిరాల కోసం దత్తుత గ్రామాలు కాకుండా వేరే గ్రామాలను ఎంచుకుని వెళ్తారు. సేవలో భాగంగా ముఖ్యంగా మారుమూల గ్రామాలకు ప్రాధన్యమిచ్చి ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వ పాఠశాలలో వారం రోజులు అక్కడే ఉండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, పారిశుధ్యం, మూఢ నమ్మకాలు, పర్యావరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.


శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటర్లు

ఎన్ఎస్ఎస్ అందించే సేవలు..

- 'స్వచ్ఛభారత్' కార్యక్రమం, నిర్వహణపై అవగాహన.
- హరితహారంతో పాటు వివిధ సంక్షేమే పథకాలపై అవగాహన కల్పించడం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన
- ఇంకుడు గుంతల ఏర్పాటు అవశ్యకత వివరించి అవగాహన కల్పిస్తారు.
- ఆరోగ్య శిబిరాలను నిర్వహించి రక్తదానం చేసే కార్యక్రమాలు చేపడుతారు.
- పర్యావరణానికి విస్తారంగా మొక్కలను యూనిట్ల వారీగా ఎంచుకున్న గ్రామాల్లో నాటి పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- గ్రామాల్లో అక్ష్యరాస్యత పెంచే దిశగా అవగాహన కల్పించి వాటిపై ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తారు.
- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తారు.
- ప్రతి ఎన్ఎస్ఎస్ యూనిట్ అంటే ఎంజీయూ పరిధిలోని 165 యూనిట్లు అదే సంఖ్యలో ఆయా ప్రాంతాల్లో గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి చొరవ తీసుకుని ప్రజల్లో చైతన్యం తెస్తారు.

ప్రతి శిబిరానికి రూ.22,500 కేటాయింపు

ప్రతి ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు శీతాకాల శిబిరాలలో భాగంగా గ్రామాల్లో వారం రోజులు సేవలు అందించేందుకు గాను రూ.22,500 ప్రభుత్వం యూనివర్సిటీ అధీనంతో అందచేస్తుంది. దీంతో పాటు ఏడాది వివిధ కార్యక్రమాల నిర్వహణకు అదనంగా మరో రూ.22వేలను అందిస్తుంది.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవకాశాలు

- ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా పనిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ల కల్పన.
- ప్రభుత్వ నిర్వహించే గణతంత్ర్య, స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యక్రమాల్లోనూ పాల్గొనే అవకాశం లభిస్తుంది.
- ప్రత్యేక శిబిరాలైన సాహస శిక్షణ శిబిరాలకు వెళ్లి సాహస అంశాలపై శిక్షణ పొందడం.
- జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులకు వివిధ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయి.

సామాజిక సేవపై అవగాహన



విద్యార్థులకు సామాజిక సేవపైనా అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. వలంటర్లలో సేవ దృక్పథాన్ని కలిస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చేస్తాం. ఆ దిశగా ఎంజీయూ పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా వలంటీర్లు ఉన్నారు. ఉత్తమ సేవలు అందిస్తుండటంతో గతంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు వచ్చింది. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు జీవన నైపుణ్యాలపై ప్రోత్సహిస్తాం. శిబిరాల్లో ఈ ఏడాది హరితహారం, స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేనున్నారు. ఇప్పటికే 165 యూనిట్ల ప్రోగ్రాం అధికారులకు, వలంటర్లకు సూచనలు పంపాం.

– డాక్టర్ దోమల రమేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, ఎంజీయూ

సమాజ సేవకు ఎన్ఎస్ఎస్ వేదిక



సమాజ సేవ అందించాలనే విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ మంచి వేదిక. ఎన్ఎస్ఎస్‌లో చేరిన విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు వస్తుంది. దీంతో తన తోటి వారికి సేవ చేయాలనే తపన పెరుగుతుంది. ప్రతి కళాశాల యాజమన్యం విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులు పాల్గొని సేవలందించే దిశగా ఎన్ఎస్ఎస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అధ్యాయనం చేయడానికి అవకాశం లభిస్తుంది.

– డాక్టర్ చిలుకూరి రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, నల్లగొండ

తొలి ఉపాధ్యాయురాలు

- నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సావిత్రీబాయి పూలే
- ఆంగ్లేయుల పాలనలో.. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఘనత
- నిమ్నకుల వర్గాలకు, స్త్రీలకు విద్యా ద్వారాలు తెరిచిన ధీరవనిత
- నేడు సావిత్రీబాయి జయంతి

మనదేశపు మెట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. నిరక్షరాస్యతపై, కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన ధీర వనిత. నేటి మహిళలకు ఆమె స్ఫూర్తి. ఆమే సావిత్రీబాయి పూలే. నాడు స్త్రీలను సమాజం హీనంగా చూసేది. అంతే కాదు బాల్య వివాహం, సతీసహగమనం లాంటి వివిధ సామాజిక జాఢ్యాలతో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి భువిపై అరుదెంచిన ధీశాలి ఆమె. విద్య ద్వారా మహిళల్లో సామాజిక చైతన్యంతో పాటు, నిరక్షరాస్యులైన వయోజన స్త్రీల ఇళ్లకు తిరిగి పాఠశాలకు తీసుకెళ్లి విద్యాబుద్ధులు నేర్పించిన సంస్కర్త. ఈమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి. బాలికల విద్య కోసం, అంటరాని కులాల అభ్యున్నతి కోసం, స్త్రీల హక్కుల కోసం అంతులేని పోరాటం చేసిన సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కథనం..

– భానుపురి

మహారాష్ట్రలో పూణా సమీపంలోని సతారా జిల్లా కందాల తాలూకాలోని నయిగావ్‌లో 1831 జనవరి 3న ఖండోజీ, లక్ష్మీబాయ్ దంపతులకు మొదటి సంతానంగా సావిత్రీబాయి జన్మించింది. మాలి అనే వెనుకబడిన కుటుంబంలో ఆమె జన్మించింది. ఆమెకు ముగ్గురు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ఆమెకు 9వ ఏటే జ్యోతిరావుపూలేతో వివాహం కుదిరింది. అప్పుడు పూలే వయసు 13 ఏళ్లు. సావిత్రి బాయ్ తల్లి తను చిన్నగా ఉన్నప్పుడే మరణించింది. 1847లో నిర్మల్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి పట్టా పొందింది. 1848 జనవరి 1తేదీన తొలి ఉపాధ్యాయురాలిగా దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపజేసుకుంది. 1890 నవంబర్ 28న తన భర్త పూలే మరణం తనను కుంగదీసింది. సత్యశోధక్ సమాజ్ సంస్థ సేవల్లో భాగంగా ఆమె 1897లో ప్లేగు ప్రబలిన ప్రాంతాల్లో రోగులకు అహర్నిశలు సేవలు చేసింది. చివరకు ఆమె అనారోగ్యానికి గురై 1897 మార్చి 10 తేదీన తుది శ్వాస విడిచింది.

వివాహం.. విద్యాభ్యాసం..

మహాత్మ జ్యోతిరావు పూలేతో 1840లో వివహం జరిగింది. భర్త వద్ద రాయడం, చదవడం నేర్చుకొని పాఠాల బోధన పద్ధతులను, బోధించే సమయంలో పాటించాల్సిన మెళకువలు నేర్చుకొని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఆనాడే చేరింది. 1848వ సంవత్సరంలో మైనార్టీ, షెడ్యూల్ తెగల పిల్లలకు అనేక ప్రాథమిక పాఠశాలలను పూణే లోనే స్థాపించారు. దళితుల్ని ముట్టుకోవడమే అంటరానితనంగా భావించే వారిలో మార్పు తీసుకోవరాడానికి ఆమె విద్యాబోధన ఆ రోజుల్లో ఎంతగానో దోహదపడింది. నూతన అలోచనలు, సాంఘిక, సాంస్కృతిక విలువలతో కూడిన విద్య సమాజానికి అవసరమని ఆమె ఆ నాడే విశ్వసించింది. మహిళా కార్మిక యూనయన్ స్థాపించి అనేక మంది మహిళలకు వారి సమర్థతలను, స్థోమతను బట్టి ఉపాధి మార్గాలు చూపెట్టింది. వారికి అనేక రకాలుగా జీవన భృతిని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. గ్రేట్ సావిత్రీ బాయ్ పూలే అని పలువురు ప్రముఖుల చేత కితాబు పొందింది.



మహిళామండలి స్థాపన

మహిళల్లో చైతన్యం, మానవ హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక రుగ్మతలపై ప్రజలను అనేక రకాలగా సావిత్రీబాయి జాగరూకులను చేసింది. ముంబై, పుణేలో క్షౌర వృత్తిదారులతో సమ్మెలు చేయించి వారిలో ఐక్యతాభావాన్ని నెలకొల్పింది. అప్పటికే తన భర్త జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షను రూపుమాపడానికి సామాజిక ఉద్యమానికి నడుం కట్టిండు.

1876-1898 మధ్య కాలంలో తన భర్త తో కలిసి సావిత్రీబాయి ఈ సామాజిక ఉద్యమంలో చురుకగా పాల్పంచుకుంది. ఈ ఉద్యమంలో బాగంగా వారు అనేక ప్రాంతాల్లో ఉచిత భోజన సదుపాయాన్ని వివిధ మారుమూల ప్రాంతాల్లో అందించడంలో సఫలికృతులయ్యారు.

ధీరత్వానికి ప్రతీక..

సావిత్రీబాయి ఏ పని చేపట్టినా దాన్ని తుదకంటూ నేరవేర్చే వరకు పట్టు విడిచేది కాదు. అలాంటి పోరాటపటిమ, స్ఫూర్తిని తన భర్త జ్యోతిరావు పూలే నుంచే పొందిందనడంలో అతిశయోక్తి లేదు. పాఠశాలలో బోధించటానికి వెళ్లినపుడు కొందరు సావిత్రీబాయిపై రాళ్ల దాడి చేశారు. కొన్నిసార్లు ముఖంపై ఉమ్మేసి అనేక రకాలుగా వేధించేవారు. ఇలా ఎన్నో సార్లు వేధించినా వెరవకుండా పేదల జీవితాల్లో అక్షరజ్యోతిని వెలిగించాలని సంకల్పించుకున్న పట్టుదలతో ముందుకు సాగేది సావిత్రీ బాయ్.

Find the value of 13_{c_r}?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{n-1}a + n_{c_2}x^{n-2}.a^2 + \dots\dots\dots n c_r x^{n-2} \cdot a^2 + \dots + n_{c_n}a^n$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \dots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \dots\dots c_n$

→ $T_{r+1} = n_{c_r}x^{n-r}a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 + x^4 + \dots\dots + (-1)^r x^r + \dots\dots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \dots\dots\dots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \dots\dots + (-1)^r(r+1)x^r \dots\dots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \dots\dots (r+1)x^r + \dots\dots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots + p(p-q)\dots\dots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \dots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots \frac{(-1)^r p(p-q)}{r!}\dots\dots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \dots\dots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots, \infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots + \frac{p(p+q)\dots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \dots\infty$

2 Marks

1) If 22_{c_r} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{c_r}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

$\therefore$ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times12^6}{2_1\times1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times9 = 36$

$\because$The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-1}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

$\therefore$ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{I_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-r}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \dots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \dots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \dots\dots + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \dots\dots + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \dots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \dots + a_{2n} \dots\dots\dots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_0 - a_1 - a_3 + \dots + a_{2n} \dots\dots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \dots + a_{2n})$

$\therefore a_0 + a_2 + \dots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \dots\dots + {}^nC_{n-1} 17 - 1) \cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \dots\dots + {}^nC_{n-1}17^1) - 2$

$= 17[2({}^nC_0 \cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \dots\dots + {}^nC_{n-1} 17)] - 2$

= 17q - 2 where q is integer

= 17q - 17 + 17 - 2 = 17 (q - 1) + 15

$\therefore$ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21C_{2r}+3$. Now the coefficient of $(3r+4)^{th}$ term $21C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21C_{3r}+3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 $\therefore$ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \dots\dots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \dots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \dots,$ .... ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{r}{q}\right) + \dots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1-\frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \dots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \dots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \dots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \dots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \dots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1-\frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \dots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \dots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \dots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots$

Where P = 1, p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \dots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{2}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \dots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_{r+1}, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

$LHS = \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left(1+\frac{a_2}{a_1}\right)} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

$R.H.S = \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is

$T_{r+1} = {}^nC_r a^{n-r} x^r$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2} (x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3 (a)^{n-3} (x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \dots (iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \dots\dots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\ \frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \dots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{3y}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{C_r}}{n_{C_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2+\frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

వైభవంగా సాగుతున్న ధనుర్మాస వేడుకలు

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయాలతో పాటు మండలంలోని రామాపురం, రేవూరు, కందిబండ గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో 18వ రోజు మంగళవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా గోదా అమ్మవారికి తిరుప్పావై పాశురపఠనం, అభిషేకాలు, అర్చనలు, ఊయలసేవ, గుడిసేవ, అర్జిత బ్రహ్మోత్సవం తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వర స్వామికి అష్టదళాలతో ఆరాధన నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వేదాంతం ప్రసాదాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.


మేళ్లచెర్వు : వేంకటేశుడికి అష్టదళ పద్మాలతో ఆరాధన నిర్వహిస్తున్న అర్చకుడు

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : హుజూర్‌నగర్‌లోని శివాలయంలో మంగళవారం శైవ ముక్కోటి సందర్భంగా గణపతిపూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కిలోల భస్మాభిషేకం నిర్వహించారు. కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీఐ నర్సింహారెడ్డి, అర్చకులు రెంటాల రవిశర్మ, సాయిభరత్‌శర్మ, ఆదిత్యశర్మ, గుండా రామనాగేశ్వర్‌రావు, కళావతి, నరసింహారావు, పద్మావతి, గుజ్జుల కొండారెడ్డి, నాగేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, గిరిబాబు, చిట్యాల అమర్‌నాథరెడ్డి, గిరిబాబు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, సీఐ నర్సింహారెడ్డి


సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శంకరమ్మ

రైతులకు నూతన పాసు పుస్తకాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు

- టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శంకరమ్మ

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రికార్డుల ప్రక్షాళన పూర్తి కావడంతో రైతులకు త్వరలో నూతన పాసుపుస్తకాలు అందించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు సీఎం కేసీఆర్ తెలిపారని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కనుకనే వచ్చే ఏడాది నుంచి పెట్టుబడి కోసం ఎకరాకి రూ. 8వేలు అందించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోందన్నారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జింకల భాస్కర్ ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ సాధించాలి

- నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : నగరపంచాయతీని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ సాధించాలని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో అపరిశుభ్రతకు తావు లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వార్డుల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల ఫొటోలను పోస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సింహ, పిల్లి శ్రీను, శ్రీను, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

రైతులకు 24గంటల కరెంట్ కేసీఆర్ ఘనత

- ఎంపీటీసీ జయమ్మ హుస్సేన్

మఠంపల్లి : రైతుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తూ 24గంటల పాటు నిరంతర విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎంపీటీసీ బుడిగ జయమ్మహుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో నాయకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, నక్సలైట్లు పెరిగిపోతారని రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న నాయకుల అపోహలను తొలగిస్తూ బంగారు తెలంగాణ సాధనకు సీఎం కేసీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, రైతుల పంటలకు సాగు నీరందించేందుకు 24గంటల విద్యుత్ అందించడం వల్ల ఇతర రాష్ట్రాలకు సీఎం ఆదర్శంగా నిలిచాడని అన్నారు.


మాట్లాడుతున్న జయమ్మహుస్సేన్

ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వ హయాంలో కరెంటు లేక ప్రజలు ఇన్వర్టర్లపై ఆధారపడ్డారని, రైతులు జనరేటర్ల సహాయంతో పంటలకు సాగునీరు పెట్టుకోవాల్సిన దుస్థితి ఉండేదని, కొన్ని పరిశ్రమలు సైతం కరెంటులేక మూతపడిన రోజులున్నాయన్నారు. కార్యక్రమంలో భూక్యా హనుమానాయక్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాలస్వామి, వినోద్, రాములు, బాలాజి పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- పశువైద్యాధికారి రవినాయక్

నేరేడుచర్ల : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుం డా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి బి. రవినాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పశువుల దవాఖానలో పశువులకు గాలికుంటు టీకాలు వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి సోకిన తరువాత జాగ్రత్తలు తీసుకునే దాని కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఉత్తమమని అన్నారు. నాలుగు నెలల వయస్సు నిండిన పశువులు, జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని, బర్రెలు, ఆవులకు 2మిల్లీలీటర్ల చొప్పున టీకా వేయించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఓ పర్యాయం క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే పశువుకి గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుందని తెలిపారు. వ్యాధి సోకిన బర్రె పాలను దూడలకు తాగించకూడదన్నారు. 20 ఆవులకు, 418 బర్రెలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 3న రామాపురం, 4న పెంచికలదిన్నె, 5న సోమారం, 6న కల్లూరు, 8న ముకుందాపురం, 9న దాచారం, 10న వైకుంఠాపురం, పత్తేపురం, 11న మేడారం, 12న దిర్శించర్ల, 13న కందులవారిగూడెం, 15న చిల్లేపల్లి, 16న బోడలదిన్నె గ్రామాల్లో గాలికుంటు వ్యాధి టీకాలను వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది మురలి, పద్మ, గోపాలమిత్ర లింగయ్య, సైదులు, భుజంగరావు పాల్గొన్నారు.


గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి రవినాయక్

రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి

- టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి

పాలకవీడు : రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి రైతులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి టీఆర్‌ఎస్ కట్టుబడి ఉంటుందని, సీఎం కేసీఆర్, విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకుని దాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు 24 గంటల కరెంటుపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రైతులు గమనిస్తున్నారని అన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని, వీటి వల్ల నీరు వృథా అవుతుందని, భూగర్భ జలాలు పడిపోతాయని ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని అన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు షేక్ సైదా మస్తాన్, రామారావు, దాదేఖాన్, రాములు, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఐడీ కార్డుల పంపిణీ

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : మండలంలోని ఫొటో, వీడి యో గ్రాఫర్లకు యూనియన్ మండల అధ్యక్షుడు శీలం నాగరాజు ఆధ్వర్యంలో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మహేష్, జాని, సైదా, శ్రీను, కృష్ణ, రాము, అనిల్, శ్రీను, హరి, స్వామి, భాను, భాస్కర్, మురళీ, వినయ్ పాల్గొన్నారు.

అబ్బిరెడ్డిగూడెంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గురుకుల పీజీటీ ఫలితాలలో గణిత విభాగంలో ఉద్యో గం సాధించిన గ్రామానికి చెందిన పందిరి హేమలత రూ.2 వేల విలువ చేసే నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తోడ్పాటును అందించేందుకు తన తల్లిదండ్రులు బండి నర్సిరెడ్డి, లక్ష్మీ సహకారంతో ఈ నోట్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన హేమలతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న దాత హేమలత


నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ గీత, ఎంపీడీఓ నాగపద్మజ

మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ రమావత్ గీత, ఎంపీడీఓ నాగపద్మజ కేక్‌కట్ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలు సుఖసంతోషాలతో పాటు పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు ఏపీఓ శేఖర్, సూపరింటెండెంట్ మూర్తి, కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యూ అరబిందో డిగ్రీ కళాశాలలో

మండల కేంద్రంలోని న్యూఅరబిందో డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు అవగాహన సదస్సు

మేళ్లచెర్వు : మండల పరిధిలోని రేవూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో జీపీటీసీ ఫంక్షన్ల్ కమిటీ సభ్యులకు ఎంటీలు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంటీలైన హనుమంతరావు, నర్సింహారావు ఒక రోజు శిక్షణ కార్యాక్రమంలో భాగంగా ఏడు కమిటీలైన వైద్యం, పౌష్టికాహారం, విద్య, వ్యవసాయ, సామాజిక భద్రత, పేదరికం నిర్మూలన, సహజ వనరులు, తాగునీరు పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై జీపీటీసీ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్ము శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎంటీ నర్సింహారావు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల– ములుగు
బాలాజీ– చేర్యాల్
వెంకటేశ్వర– ఏటూరునాగారం
సూర్యా కళామందిర్– నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా– కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం – అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్– సూర్యాపేట్
వెంకటేశ్వర – కోదాడ
వెంకటేశ్వర – పెబ్బేరు
తారసినిమా – మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల– భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్


మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగోట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.



తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.



వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి



ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

యాదాద్రిలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి ఆలయంలోని మంగళవారం శ్రీఆంజనేయస్వామి వారికి 108త మలపాకులతో ఘనంగా ఆకు పూజ నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన బూరెలు, అరటిపళ్లు నైవేద్యంగా సమర్పించారు. ఆకుపూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పుష్కరిణి, కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.


ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు


బాలాలయంలో భక్తుల కోలాహలం

మంత్రాల నెపంతో ఇద్దరిపై దాడి


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏసీపీ ఆర్.రమేశ్

చౌటుప్పల్ రూరల్ : మంత్రాల నెపంతో వృద్ధుడిని, మనువడిని చితికబాదిన సంఘటన మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిత్రాల సురేశ్(16) సోమవారం అర్ధరాత్రి పొరుగున ఉన్న బొల్లమోని జంగయ్య ఇంట్లోకి ప్రవేశించి దుస్తులు అపహరిస్తుండగా కుటుంబ సభ్యులు పట్టుకున్నారు. అతడి వద్ద దుస్తులతోపాటు పసువు, కుంకుమ గుర్తించారు. తాత చిత్రాల మల్లయ్య(70) చెప్పడంతోనే తాను దుస్తులు దొంగలించడానికి వచ్చానని చెప్పడంతో తాత మనువలపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఏసీపీ ఆర్.రమేశ్, సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు సాయిలు, మల్లీశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ మమత, సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, వీఆర్వోలు ఖయ్యూం, గుత్తా వెంకట్‌రెడ్డి బాధితులను తరలించడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. పోలీసులు వారికి సర్దిచెప్పి బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇరువర్గాల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.

బ్యాటరీల కంపెనీలో చోరీ

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణగిరిలో ఉన్న ఆకాశ్ మెటల్ ఇండస్ట్రీలో దొంగతనం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంపెనీ యజమాని జగన్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కంపెనీలో బ్యాటరీలు తయారు చేస్తుంటారు. ప్రతిరోజులాగే ఆదివారం సాయంత్రం విధులు పూర్తిచేసుకున్న అనంతరం కంపెనీకి తాళంవేసి వెళ్లారు. సోమవారం జనవరి 1 సందర్భంగా సెలవుకావడంతో కంపెనీ తెరువలేదు. మంగళవారం ఉదయం కంపెనీ తెరిచిన యజమాని గోడౌన్‌లో నిల్వచేసిన బ్యాటరీల తయారీకి ఉపయోగించే లెడ్‌బార్‌లు చోరీకి గురైనట్లు గుర్తించారు. సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి కిటికీ గుండా కంపెనీలో చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. కంపెనీ ప్రహరీ గోడకు సైతం కన్నంవేసి ఉండటాన్ని గమనించారు. ఆటోలో వచ్చిన దుండగులు రూ. 2 లక్షలు విలువైన 60 లెడ్‌బార్లను దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. గతంలో కూడా దొంగతనం జరిగిందని వారు తెలియజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

విద్యార్థులకు పౌష్టికాహారం

• ఎస్సీ వసతిగృహ విద్యార్థులకు వారంలో ఒకసారి చికెన్ • జిల్లాలో 3600మంది విద్యార్థులకు లబ్ధి • హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

హుజూర్‌నగర్‌టౌన్ : వసతి గృహాల్లో చదువుతున్న పేద దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం అధికంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. గత సీమాంధ్ర పాలకు నిర్లక్ష్యం కారణంగా వసతిగృహాల్లో, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులు చదువుకు దూరం కావొద్దనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యార్థుల మాదిరిగా విద్యనందించేందుకు ప్రభుతం కృషి చేస్తుంది. సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సన్న బువ్వతో పాటు వారంలో ఒకరోజు చికెన్‌తో కూడిన బిర్యని అన్నం అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



భోజనం చేస్తున్న విద్యార్థులు

3600 మంది విద్యార్థులకు లబ్ధి



హుజూర్‌నగర్ వసతిగృహంలో సిద్ధంగా ఉన్న వంటకాలు

జిల్లాలో మొత్తం 39ఎస్సీ వసతి గృహాలు ఉండగా అందులో 3600మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం ఎస్సీ గురుకుల వసతిగృహాల్లో ప్రతి రోజు మెనూ ప్రకారం ఉదయం జొన్న సంకటి, పులిహోర, కిచిడి, ఉప్మా, అరటిపండు ఇస్తారు. అదేవిధంగా సాయంత్రం పాఠశాల నుంచి వసతిగృహానికి వచ్చిన తర్వాత శనగలు, పల్లిపట్టిలు అందిస్తారు. రాత్రి సమయంలో భోజనంలో ఆకుకురాలు, సాంబారు, మజ్జిగతో పాటు ప్రతి రోజు గుడ్డు అందజేస్తారు. ప్రతి ఆదివారం చికెన్‌తో కూడిన భోజనం తాజా కూరగాయలు అందిచేందుకు ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఈ విద్యసంవత్సరము నుంచి నూతన మెనూను అమలు చేస్తున్నారు.

పెంచిన మెస్ చార్జీలు

6, 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రతి నెల గతంలో రూ.850 ఇచ్చేవారు. ప్రస్తుతం రూ. 1100 ఇస్తున్నారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి గతంలో రూ.750 ఉండేది ప్రస్తుతం రూ.950 ఇస్తున్నారు. అదేవిధంగా ప్రతి నెల ఒక్కొ విద్యార్థికి కాస్మొటిక్ చార్జీ ప్రభుత్వం రూ.62అందిస్తుంది.

ఇంట్లో మాదిరి గానే భోజనం



మాది నేరేడుచర్ల మండలం కల్మలచెర్వు హుజూర్‌నగర్ వసతిగృహంలో 3వ తరగతి నుం చి చదువుతున్నాను. ప్రస్తుతం 5వ తరగతి ప్రభు త్వ పాఠశాలలో చదువుతూ వసతిగృహంలో ఉం టున్నాను. గతంలో ఎప్పుడు ఇలాంటి మెనూను ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రతి ఆదివారం చికెన్ అందిస్తుండటంతో ఆనందంగా ఉంది.

– కాకి సాయి, 5వ తరగతి

గతంలో ఇలాంటి మెనూ లేదు



మాది చింతలపాలెం మండలం వెల్లటూరు వ్యవసాయ కుటుంబం దీంతో ఇక్కడి వసతిగృహాలో 4వ తరగతి నుంచి చదువుతున్నాను. గతంలో ప్రతి రోజు దొడ్డు అన్నం పెట్టేవారు కాదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి రోజు పౌష్టికాహారంతో అందిస్తుంది.

–సిసింద్రి, 8వ తరగతి, మేళ్లచెర్వు

మెనూ ప్రకారం అందిస్తున్నాం



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నెల నుంచి నూతన మెనూను వసతిగృహ విద్యార్థులకు అందిస్తున్నాం. ప్రతి రోజు టిఫిన్ తర్వాత అరటిపండు, గుడ్డుతో పాటు ఆదివారం చికెన్‌ను అందిస్తున్నాం విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుంది.

–ఉదారి రమేష్, వసతిగృహఅధికారి హుజూర్‌నగర్

ఎకో టూరిజానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

• 15 ఎకరాల్లో ఏర్పాటు

నేరెడుగొమ్ము(చందంపేట) : ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ఏకో టూరిజం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో అధికారులు పలుమార్లు ఈ ప్రాంతాన్ని ప్రాంపరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. దీంతో మంగళవారం ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది.



వైజాగ్ కాలనీ సమీపంలో తెల్ల గుట్టవద్ద ఎకో టూరిజం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన ఏకో టూరిజంలో భాగంగా నల్లగొండ జిల్లా నేరెడుగొమ్ము మండలంలోని చిన్న మునిగల్ గ్రామ పరిధిలోని వైజాగ్‌కాలనీ సమీపంలో ఉన్న తెల్ల గుట్టను ఇందుకు ఎంపిక చేశారు. వైజాగ్ కాలనీ సమీపంలో ఉన్న సుమారు 15ఎకరాల ప్రభు త్వ భూమిని దీనికోసం గుర్తించారు. రూ.5 కోట్లతో ఎకో టూరిజం ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాం తంలో టూరిజం పార్కు ఏర్పాటైతే నేరెడుగొమ్ము, చందంపేట మండలంలోని వివిధ గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. నేరెడుగొమ్ము మండలం పరిధిలోని పెద్దమునిగల్, చిన్న మునిగల్, వైజాగ్ కాలనీ గ్రామాలలో వివిధ ఆలయాలు ఉండటంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పెద్దమునిగల్‌లోని తుల్జా భవాని దేవాలయం, చిన్న మునిగల్ పరిధిలో గోపాలస్వామి ఆలయం, అదేవిధంగా సాగర్ వెను క జలాల సమీపంలో ఏలేశ్వరం గుట్టలో మల్లన్న ఆలయం, శివాలయంలు ఉండడం వల్ల పర్యాటకులు కూడా అధి క సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఇక్కడే సాగర్ వెనుక జలాలు ఉండటంతో పర్యాటకులతో సందడిగా మారనుంది.



నాగార్జున సాగర్ వెనుక జలాల్లోని ఏలేశ్వరం గుట్ట

కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ కోర్సుల ఫీజు గడువు పెంపు

బొడ్రాయిబజార్ : కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ దూరవిద్యా ద్వారా డిగ్రీ బీఏ, బీకామ్ అడ్మిషన్‌కు ఫీజు చెల్లించడానికి ఈ నెల 11వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కాకతీయ యూనివర్శిటీ స్టడీ సెంటర్‌గా గుర్తింపు పొందిన శ్రీ వినాయక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగపల్లి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ అడ్మిషన్లకు ఫీజు చెల్లించేందుకు ఈ నెల 25 వరకు గడుగు పొడిగించినట్లు తెలిపారు. ఎలాంటి విద్యార్హత లేకుండా నేరుగా డిగ్రీ అడ్మిషన్ పొందుటకు వయస్సు ప్రాతిపదికన 18సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు వేరుగా అడ్మిషన్ పొందవచ్చన్నారు. అడ్మిషన్ కొరకు వివరాలకు సెల్ : 9696756756కు సంప్రదించాలన్నారు.

శిశుగృహను సందర్శించిన కలెక్టర్



శిశు గృహలో చిన్నారులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నీలగిరి: జిల్లా కేంద్రంలోని శిశుగృహను కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మంగళవారం రాత్రి సందర్శించారు. శిశువుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన సదుపాయాలు వెంటనే సమకూర్చాలని పీడీని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్యాలను పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో చిన్నారులు శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదమున్నందున గదిలో టెంపరేచర్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ పుష్పలత, సీడీపీఓ కృష్ణవేణి, ఎన్‌హెచ్‌ఎం కో–ఆర్డినేటర్ ఉమామహేశ్వరి, పిల్లల డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డీసీపీఓ లక్ష్మి, మేనేజర్ కమలాబాయ్ సోషల్ వర్కర్ రజిత, సందీప్ ఉన్నారు.

ఇగ్నోలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి: జిల్లా కేంద్రంలోని కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) స్టడీ సెంటర్‌లో డిగ్రీ, పీజీ డిప్లమో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9985245036లో సంప్రదించాలని ఆయన సూచించారు.

మంత్రి జగదీష్‌రెడ్డికి ప్రజల మన్ననలు

• ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



మంత్రికి అభినందనలు తెలుపుతున్న విప్ సునీతామహేందర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : 24 గంటలు నిరంతరంగా విద్యుత్‌ను అందజేస్తూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కరెంటు వస్తదో రాదో తెలియని పరిస్థితి నుంచి 24 గంటలు నిరంతర సరఫరా వరకు అనేక చర్యలు తీసుకున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలబడి విజయవంతం చేశారని అభినందించారు. మంత్రి మొక్కవోని దీక్షతో శ్రమించారని, దానికి ఫలితంగా 24 గంటల విద్యుత్ సరఫరా అని ఆమె ప్రశంసించారు. విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇప్పించే విషయంలో కూడా మంత్రి చొరవ చూపారని చెప్పారు. విప్లవాత్మక విజయమందించి కరెంటు కష్టాలకు శాశ్వత విముక్తి కలిగించడం అభినందనీయమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఉన్నారు.

కలెక్టర్ భవన నిర్మాణానికి సహకరించాలి : ఆర్డీఓ


మాట్లాడుతున్న ఆర్డీఓ మోహన్‌రావు

చివ్వెంల : నూతన కలెక్టర్ భవన నిర్మాణానికి కుడకుడ గ్రామ ప్రజలు సహకరించాలని ఆర్డీఓ ఎస్.మోహన్‌రావు అన్నారు. మంగళవారం కుడకుడలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణం చేపట్టనున్న స్థలం విశాలంగా, అందరికి అనువుగా ఉన్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి అడ్డు పడకుండా గ్రామస్తులంతా సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈవీ రామ్మోహన్‌రావు, గిర్దావర్ శ్రావణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణను వేగవంతం చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో నీటి పారుదల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

సూర్యాపేట, నమస్తే తెలంగాణ : సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు కాల్వల కోసం జరిగే భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్‌కే జోషి కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ సేకరణపై ఆయన మాట్లాడారు. భూ సేకరణ కింద భూములు కోల్పోయే రైతులకు పరిహారం వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించేందుకు నిధులను వెంటనే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు రెండు రోజుల్లో పంపాలని ఆదేశించారు. మార్చి బడ్జెట్‌లో ఈ ప్రతిపాదనలు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సురేంద్రమోహన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 102.02ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 94.19ఎకరాల భూ సేకరణ చేసి పరిహారం చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన 7.22ఎకరాలకు సంబంధించిన పరిహారం త్వరలోనే అందే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ సంజీవరెడ్డి, కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిసరాల

పరిశుభ్రత మన బాధ్యతే..

- పార్కులను తలపించేలా పోలీస్ కార్యాలయాలను తీర్చిదిద్దుతా
- ఇకపై ప్రతివారం ఖాళీ సమయంలో పిటిక్ నిర్వహిస్తాం
- అందుబాటులో ఉన్న సిబ్బంది మాత్రమే పాల్గొనాలి
- జిల్లా పోలీస్ కార్యాలయంలో పిటిక్ సందర్భంగా ఎస్పీ ప్రకాష్‌జాదవ్


తట్టలోకి మట్టి ఎత్తుతున్న ఏఎస్పీ షేక్ ఇస్మాయిల్, తదితర సిబ్బంది

కుడకుడరోడ్డు : సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలతో విధులు నిర్వహించడంతోపాటు పోలీస్‌స్టేషన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతేనని ఎస్పీ ప్రకాష్‌జాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పిటిక్ నిర్వహించి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పరేడ్ గ్రౌండ్‌ను శుభ్రపరిచారు. మొక్కలకు నీరు పోసి పలు చోట్ల గుంతలు తీసి పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజలకు మరింత చేరువయ్యామని, ప్రజలు కూడా ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా ఫిర్యాదులు చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. గతంలో పోలీస్‌స్టేషన్ అంటేనే భయబ్రాంతులకు గురయ్యే వారని, స్టేషన్లలో వాతావరణం కూడా అదే రీతిలో ఉండేదన్నారు. అందుకోసం స్టేషన్లలోని పరిసరాల్లో కూడా మార్పులు జరిగాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారంలో జిల్లా పోలీసులు కూడా భాగస్వాములై తమ పరిధిలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా విజయవంతమై అన్ని స్టేషన్లలో పార్కులను తలపించేలా మొక్కలతో పూర్తిస్థాయి పరిశుభ్రతతో నింపేందుకు ఇక నుంచి వారంలో ఒక రోజు పిటిక్, గ్రీన్‌డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బంది మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, ఇతరులను ఇబ్బంది పెట్టడం జరుగదన్నారు. హరితహారం ద్వారా ఇప్పటికే జిల్లా పోలీసు కార్యాలయంలో చాలా పూల మొక్కలు నాటడం జరిగిందని, మొక్కల చుట్టూ సిబ్బంది అందమైన ఆకృతిలో ఎర్రటి ఇటుకలు అమర్చడం అద్భుతంగా ఉందన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది స్వతహాగా పిటిక్ చేస్తున్నారని అన్నారు. ఇదే తరహాలో అన్ని పోలీస్‌స్టేషన్లను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ షేక్ ఇస్మాయిల్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, టౌన్, రూరల్‌సీఐలు శివశంకర్, ప్రవీణ్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఆర్ఐలు శ్రీనివాస్, నర్సింహారావు, ఎస్ఐలు సంతోష్‌కుమార్, క్రాంతికుమార్, డానియేల్‌కుమార్‌తోపాటు ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్పీ కార్యాలయంలో గడ్డి చెక్కుతున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సిబ్బంది

హరితహారం లక్ష్యాలను చేరుకోవాలి

• ఎంపీపీ మనీషావీరప్రసాద్



నర్సరీలో మొక్కల పెంపకం కోసం మట్టి పడుతున్న ఎంపీపీ మనీషావీరప్రసాద్

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం 4వ విడుత హరితహారం లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న వన నర్సరీ కేంద్రంలో ఆమె హరితహారం 4వ విడత మొక్కల పెంపకాన్ని పనులను ఆమె ప్రారంభించారు. ఈ నర్సరీలో లక్ష టేకు మొక్కలు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లక్ష టేకు మొక్కలను పెంచి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పచ్చని తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ విడతల వారీగా రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలను నాటిస్తున్నట్లు చెప్పారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శిరీష, ఏపీఎం వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు దావుల వీరప్రసాద్, బైరబోయిన రామలింగయ్య, దావుల లింగయ్య, నర్సరీ నిర్వాహకుడు నోముల పుల్లయ్య, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు

తుంగతుర్తి : మండల పరిధిలోని కర్విరాలలో నేడు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుడిపాటి సైదులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ, దాయం విక్రంరెడ్డి, తాటికొండ సీతయ్య, ఆలయ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, గుండగాని రాములుగౌడ్, నల్లు రాంచంద్రారెడ్డి, సర్పంచ్ చర్లపల్లి మల్లమ్మసాయిలు, శ్రీనివాస్‌గౌడ్, సైదులు, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోష్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

నాగారంలో..

నాగారం : మండల పరిధిలోని పసునూరు గ్రామ ఆవాసం శాంతినగర్ గ్రామానికి నేడు నేడు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని అంబయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శాంతినగర్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేష్, విజయ్, లింగయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాలను ఓడీఎఫ్ గ్రామంగా మార్చేందుకు సహకరించాలి

• సింగిల్ విండో చైర్మన్ రజాక్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సింగిల్ విండో చైర్మన్ రజాక్

మద్దిరాల : ప్రతి ఒక్కరి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మద్దిరాలను ఓడీఎస్ గ్రామంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సింగిల్ విండో చైర్మన్ ఎస్.ఎ.రజాక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. 35సంవత్సరాలుగా అభివృద్ధిలో కుంటుపడిన మద్దిరాల గ్రామాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దత్తత తీసుకొని మూడున్నరేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మద్దిరాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ.12వేల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని మద్దిరాలను ఓడీఎఫ్ గ్రామంగా మార్చితే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఫసీయొద్దీన్, సర్పంచ్ రాంపాక మంజులసైదులు, ఏపీఓ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యుడు పగిళ్ల శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ దండె నర్సయ్య, రాఘవరాజు, శేరి వీరారెడ్డి, తేలుకుంట్ల అంజయ్య, వర్రె లింగయ్య పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

నూతనకల్ : రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్లసింగారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ప్రస్తుతం గాలికుంటు వ్యాధి సోకుతున్నట్లు తెలిపారు. దీంతో పశువులు అనారోగ్యం బారిన పడి మేత మేయవన్నారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్ర వెంకన్న, రైతులు రామేశ్వరం, లింగయ్య, వెంకటేశ్వర్లు, జానకిరాంరెడ్డి తదితరులు ఉన్నారు.



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న వైద్యాధికారి అనిల్

‘టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు భూటకం’



మాట్లాడుతున్న టీఆర్ఎస్ మండల నాయకులు వెంకన్న, వెంకన్న

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు యాకూబ్ అలీతో పాటు 50మంది కాంగ్రెస్‌లో చేరిక అనేది భూటకమే తప్ప ఎలాంటి చేరికలు జరగలేదని టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తీగల వెంకన్న, మండల నాయకుడు గుడ్ల వెంకన్న అన్నారు. మంగళవారం గుమ్మడవెల్లి గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడారు. యాకూబ్‌అలీ, ఆయన సోదరుడు ఇస్మాయిల్, పప్పుల చంద్రయ్యను గత మూడు నెలల క్రితమే పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘున కింద సస్పెండ్ చేసినట్లు తెలిపారు. టీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన వారికి ఇప్పుడు కండువాలు కప్పి అసత్య ప్రచారాలు చేయడం హస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో నెల రోజుల క్రితమే రూ.25లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 8లక్షలతో ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం క్రితం బొడ్రాయి ఉత్సవాల్లో లక్షన్నరతో ఎల్ఈడీ బల్బులు ఎమ్మెల్యే అందజేసినట్లు తెలిపారు. రాజకీయ కక్ష్యలతో రగిలిపోయే గుమ్మడవెల్లి గ్రామాన్ని ప్రశాంతంగా చేయడంతో పాటు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక అలజడులు సృష్టించి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేయడం సరి కాదన్నారు. సమావేవంలో మలికంటి రమేష్, వల్లపు యాకయ్య, గాడ్డుల లింగరాజు, మల్లయ్య, టి.యాకయ్య తదితరులు ఉన్నారు.



హైదరాబాద్ ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

5న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్గనైజర్ బాలరాజు

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఈ నెల 5న కీ.శే.మోగదాల శేఖర్‌యాదవ్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ గైగుళ్ల బాలరాజు అన్నారు. మంగళవారం వెలుగుపల్లి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. క్రికెట్‌లో గెలుపొందిన వారికి ప్రథమ రూ 8,116లు, ద్వితీయ రూ. 5,116లు అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు 250 ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ ఆర్గనైజర్‌లు మొగదాల పరమేష్, గుడిపాటి సుమన్, బడుగుల సాయి, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



అవగాహణ సదస్సులో మాట్లాడుతున్న చరణ్‌నాయక్

నూతనకల్ : పల్స్ పోలీయోను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ చరణ్‌నాయక్ మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఆనంద్‌గౌడ్, సీతరాంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

అర్వపల్లి : పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంపీపీ మనీషావీరప్రసాద్, ఆ సంఘం నాయకులతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలూనాయక్, పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు డి.మహేష్, సి.హెచ్. ధర్మయ్య, జె.ప్రసాద్, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, చంద్రారెడ్డి, ప్రతాప్, క్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మంజుల, సుగుణ, అంజలి, యాదగిరి, రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మనీషావీరప్రసాద్, పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు

వన సంపదపై గొడ్డలి పెట్టు


- వృక్షాలను నరికేస్తున్న దళారులు
- బొగ్గు బట్టీలు, కోత మిల్లులకు తరలుతున్న వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటి అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 3 విడుతల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటించారు. ఇదిలా ఉండగా కొంతమంది అక్రమార్కులు, మధ్య దళారులు అక్రమ సంపాదనే ధ్యేయంగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. మామూలుగా చెట్లను నరకాలంటే వన సంరక్షణ అధికారుల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. కాని దానికి భిన్నంగా దళారులు పెద్ద పెద్ద వృక్షాలను అక్రమంగా నరికి లక్షలు గడిస్తున్నారు. నరికిన వాటిని బొగ్గు బట్టీలకు తరలించి వాతావరణ కాలుష్యానికి కారకులవుతున్నారు. కొందరు అరుదుగా దొరికే వృక్షాలని చూడకుండా విలువైన వాటిని నరికి కట్టెల మండె, కోత మిషన్లకు తరలిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని వల్లభాపురం, తిరుమలగిరి, గుంజలూరు, దురాజ్‌పల్లి, లక్ష్మణ్‌నాయక్ తండా, బి.చందుపట్ల గ్రామాల్లో మోదుగు, తుమ్మచెట్లు చాలా వరకు తగ్గాయి.


లక్ష్మణ్‌నాయక్‌తండా శివారులో నరికిన భారీ వృక్షం


వాహనంలో తరలిస్తున్న కలప

వన సంపదను కాపాడాలి



పెద్ద చెట్లను నరకకుండా పర్యావరణాన్ని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. అక్రమంగా నిర్వహిస్తున్న బొగ్గు బట్టీల ద్వారా వాతావరణం కాలుష్యమై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే రక్షణ చర్యలు చేపట్టి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వన సంపదను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– శ్రీను, గుంజలూరు

చర్యలు తీసుకోవాలి



చెట్లను నరికి అక్రమ రవాణా చేసి తరలిస్తున్న వారిని అధికారులు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములయ్యేలా అవగాహన కల్పించాలి. విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలి.

– రాములు, చివ్వెంల

ఎస్సీ శ్మశాన వాటిక పనులు ముమ్మరం

- రూ.28లక్షల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్సీలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఎస్సీల శ్మశాన వాటిక నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో రూ.28లక్షల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మున్సిపాలిటీ ద్వారా వెచ్చించి ఈ పనులను అధికారులు చేపడుతున్నారు. సెప్టెంబర్ 1న 2017న ఈ పనులకు విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన నాటి నుంచి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ పర్యవేక్షణలో ఇప్పటికే 3 బర్నింగ్ హాల్స్ నిర్మించారు. స్నానాల గదులు ఏర్పాటు చేశారు. దింపుడుగళ్లం తదితర పనులు చేపట్టగా గ్రీనరీని ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని 16, 1, 7, 18, 19, 20, 21, 23, 24 వార్డుల ప్రజలకు ఉపయోగిస్తారు. గతంలో ఈ శ్మశాన వాటికలో సమాధులు కనిపించకుండా విచ్చలవిడిగా కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి పాములు తదితర క్రిమి కీటకాలకు స్థావరంగా ఉండేది. ఇందులోకి వెళ్లడానికే అక్కడి ప్రజలు భయపడి పక్కనే ఉన్న పుల్లారెడ్డి చెరువు కట్టకు మృతదేహాలను పాతిపెట్టడం లేదా దహనం చేయడం చేసేవారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ హయాంలో మంత్రి జగదీష్‌రెడ్డి చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ నాయకత్వంలో శ్మశాన వాటికలకు కొత్త కల సంతరించుకుంటున్నాయి. దీంతో అక్కడి ప్రజలు ప్రభుత్వం రూ.28లక్షలు విడుదల చేసి శ్మశాన వాటికలను అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇందులోకి పుల్లారెడ్డి చెరువు అలుగుపోస్తే ఆ నీరు ప్రవేశించే అవకాశం ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు శ్మశాన వాటికకు ఆనుకోని ఉన్న అలుగుకు 5అడుగుల వరకు బేస్మెంట్ ఆపై ప్రహరి, మరుగుదొడ్లు, లైటింగ్ కమాన్ రిటర్నింగ్ వాల్ వంటి తదితర ఏర్పాట్లు చేసేందుకు మరో రూ.30లక్షల వరకు ఖర్చు అవుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. వాటిని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


ఎస్సీ శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసిన ఘాట్లు

గతంలో భయం వేసేది



మా కాలనీవాసులు బంధువులు ఎవరైనా కాలం చేసినప్పుడు ఖననం చేయాలంటే ఈ శ్మశాన వాటికలోకి వెళ్లాలంటేనే భయపడేవాళ్లం. పిచ్చి చెట్లు, కంపచెట్లు ఏపుగా పెరిగి పాములు ఉంటాయేమోనని వెళ్లడానికి ఇబ్బందిగా ఉండేది. కట్ట మీదనే కార్యక్రమాలు చేసేవాళ్లం, కొంత వరకు సమస్య పరిష్కారమైనట్లే ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– పిడమర్తి నాగరాజు, రాజీవ్‌నగర్

ఇంకా కొన్ని ఏర్పాటు చేయాలి



ఇప్పుడు ఏర్పాటు చేసినవి సరిపోవు. మరుగుదొడ్లు అలుపుగోడ, రాత్రివేళ ఇబ్బంది లేకుండా లైట్లు, ప్రారంభంలో ఆర్చ్ వంటి ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న పనులు పర్వాలేదు.

– జన్నపాల యల్లయ్య, రాజీవ్‌నగర్

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిబాయి


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతి

సూర్యాపేటటౌన్ : అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిబాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజీవ్‌నగర్, అంబేద్కర్‌నగర్, గిరినగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన అనంతరం వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల బారిన పడకుండా, పిల్లలకు టీకాలు వేయించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు జమున, రంగారెడ్డి, సోమిరెడ్డి, సబ్ యూనిట్ అధికారి నర్సింహ, డీపీఎంఓ కృష్ణయ్య, హెచ్‌ఈ శ్రీనివాస్, మంగ, కరుణాకర్, స్వామి, భార్గవి, వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు

కుడకుడరోడ్డు : జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం డీఎస్పీ నాగేశ్వర్‌రావు సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పడిన నాటి నుంచి రద్దీ బాగా పెరిగిందని వాహనాల రాకపోకలకు వ్యాపారస్తులకు, ప్రజలకు కొంత మేర ఇబ్బంది కలుగుతుందన్నారు. రోడ్లు ఇరుకుగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయినప్పటికీ ట్రాఫిక్ సిబ్బంది నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది ఇంకా మెరుగైన సేవలందిస్తూ ట్రాఫిక్ సమస్య పూర్తి స్థాయిలో తీరే విధంగా చర్యలు చేపడుతామన్నారు. గత ఏడాది 14.1వేయి ఎంవీ యాక్ట్ కేసుల ద్వారా రూ.23లక్షల జరిమానాలు, 638 డ్రంక్ అండ్ డ్రైవ్‌ల ద్వారా రూ.5.70లక్షలు, 38బైక్‌లు, 20 ఆటోలు, 1 కారు, 1లారీ సీజ్ ద్వారా రూ.2లక్షలు, 423 స్మోకింగ్ కేసుల ద్వారా రూ.84.3వేల చొప్పున జరిమానాలు వసూలు చేయడం జరిగిందన్నారు. అన్ని రంగాల వారు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలన్నారు. డివిజన్ స్థాయిలోని అన్ని పోలీస్‌స్టేషన్లను తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ సంతోష్‌కుమార్, పీసీలు నరసింహరావు, నాగరాజుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన టీటీయూ నాయకులు


డీఈఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

కుడకుడరోడ్డు : తెలంగాణ టీచర్స్ యూనియన్ నాయకులు మంగళవారం డీఈఓ బి.వెంకటనర్సమ్మను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బచ్చుపల్లి శంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్‌తోపాటు ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని సైనిక్ పురికాలనీ దగ్గర గల ఫిల్టర్‌బెడ్‌లో ప్రధాన పైపులైను లీకేజీ కారణంగా బుధ, గురువారాలు రెండ్రోజుల పాటు 8వ వార్డు నుంచి 25 వార్డులకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చివ్వెంల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీని ఎంపీపీ కల్వగిరి యశోద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, పీఆర్‌టీయూ నాయకులు బి.రాంబాబు, జితేందర్‌రెడ్డి, శివశంకర్, శ్రీను, దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటి, విష్ణుకుమార్ పాల్గొన్నారు.



ఆత్మకూర్.ఎస్ : మండల పరిధిలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ సంఘం క్యాలెండర్‌ను ఎంఈఓ ధారాసింగ్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకన్న, రమేష్, అక్షపతి, ప్రసాద్, రాధాకృష్ణ, జానీమియా, సులోచన, అనసూయ, యాదగిరి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ లక్ష్యసాధన దిశగా పని చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ ఎస్.కిరణ్‌కుమార్



బి.చందుపట్ల పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న హెచ్‌ఎం వెంకటరెడ్డి

- కార్యాలయాలు, పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు
- కేక్ కట్ చేసిన డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్

చివ్వెంల : నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను పెట్టు కొని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని డీఆర్‌డీఓ ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఆయన మాట్లా డారు. ప్రతి ఒక్కరూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా పని చేయాలని చేసే పనుల్లో విజయం సాధించా లని ఆకాంక్షించారు.

చందుపట్ల ప్రాథమిక పాఠశాలలో...:

మండల పరిధిలోని బండమీది చందుపట్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నూకల వెంకటరెడ్డి కేక్‌కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు గత సంవత్సరం కన్నా భిన్నంగా, గొప్పగా లక్ష్యాలను ఎంచుకొని విద్యలో విజయం సాధించాలన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆర్.కృష్ణ, టి.నాగ మణి, పద్మజ, రవీందర్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జయంతిని విజయవంతం చేయాలి

బొడ్రాయిబజార్ : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో నేడు ఘనంగా నిర్వహించే సావిత్రిబాయిపూలే 187వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్డులోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

మత్స్యకారుల మహాగర్జనను జయప్రదం చేయాలి

సూర్యాపేటరూరల్ : మత్స్యకార్మికుల సంక్షేమానికి సామాజిక అభివృ ద్ధికి జనవరి 5న హైదరాబాద్‌లోగల శంషాబాద్‌లో నిర్వహించే మత్స్య కార మహాగర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో చలో శంషాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లా డారు. మత్స్యకార్మికుల అభివృద్ధి కోసం నిర్వహించే ఈ మహాగర్జనకు మత్స్యకార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్ర మంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు నాగార్జునరెడ్డి, ఎల్లయ్య, అంజయ్య, భిక్షం, నర్సింహ, భిక్షం, పుల్లయ్య పాల్గొన్నారు.

ఎస్‌ఎంసీ తీర్మానాల మేరకే నిధులు వెచ్చించాలి

- ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ కోటేశ్వర్‌రావు



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

పెన్‌పహాడ్ : పాఠశాల అభి వృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పాఠశాల అభివృద్ధిక మిటీ (ఎస్‌ఎంసీ) తీర్మానాల మేరకే ఖర్చు చేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ పిన్నేని కోటేశ్వర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో మండలంలోని అన్ని పాఠశాలల ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, హెచ్‌ఎంలకు పాఠశాల అభివృ ద్ధిలో ఎంఎస్‌సీ సభ్యుల విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థి చదువులో ముందుండేలా చూడాలన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్య అందిం స్తుందని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేసి మంచి ఫలి తాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మెంచు వెంకన్న, వెంకటరమణ, రిసోర్స్‌పర్సన్ నల్లా శ్రీనివాసులు, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డు సభ్యులు, ఎస్‌ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా గౌరవ ముఖ్య సలహాదారుడిగా డా.సుధీర్



డాక్టర్ సుధీర్

బొడ్రాయిబజార్ : టీఎస్ సీపీఎస్‌ఈయూ సూర్యాపేట జిల్లా గౌరవ ముఖ్య సలహ దారుడిగా పెన్‌పహాడ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌ను ఆ సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్ను కుంది. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మన్సూరు నాగన్న, ప్రధాన కార్యదర్శి లక్కపాక ప్రవీణ్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1నుంచి ప్రభుత్వ ఉద్యో గంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధా నంతో ఎలాంటి భద్రత భరోసా లేకుండా అనేక ఇబ్బందు లకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించా లని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.నర్సింహా రావు, గుయ్యని ప్రసాద్, నరేష్, రమేష్, రవీందర్, ప్రకా ష్‌బాబు, నజీర్, ఏఈ శిరీష్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రార్థనా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్



కరపత్రాలు విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, పాస్టర్లు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ కౌన్సిల్ ఆహ్వానం మేరకు ఈ నెల 5న సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్‌లో బంగారు తెలంగాణ స్వచ్ఛ భారత్‌ల కోసం నిర్వహించే ప్రత్యేక ప్రార్థన రోజును విజయవంతం చేయాలని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ పిలుపుని చ్చారు. మంగళవారం స్థానిక గాంధీపార్కులో ఈ కార్యక్రమానికి సంబం ధించిన కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. సుమారు 10ల క్షల మందితో నిర్వహించే ప్రార్థన రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం కేసీఆర్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు క్రిస్టియన్ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్‌రావు, అంతర్జాతీయ ప్రసంగీకుడు బిల్లిగహామ్ కుమార్తె అన్నీ గ్రహమ్ లాట్జ్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సి లర్ తండు శ్రీనివాస్‌గౌడ్, ముస్లిం మైనార్టీ నాయకులు హాజీజ్‌పాష, క్రిస్టి యన్ మైనార్టీ నాయకులు పూర్ణశశికాంత్, పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్య క్షుడు మీసాల గోవర్ధన్, సీనియర్ పాస్టర్లు బొక్క ఎలియారాజు, పి.దాని యేలు, గుండు శ్యాముల్, ముల్లంగి జాకబ్, కందుకూరి యేసురాజు, కె.అంద్రేయ, జాన్, కోశా యేసురత్నం, మణిదాసు, సురేష్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగయ్య



సట్టు నాగయ్య

బొడ్రాయిబజార్ : తెలం గాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట పట్టణానికి చెందిన సట్టు నాగయ్యను నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మంగళవారం ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సట్టు నాగయ్య మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి, పురోభివృద్ధికి నిరంతరం పాటుపడుతూమన్నారు. తన నియామకానికి సహకరించిన ఆ సంఘం నాయకులు సత్యనారాయణపిళ్లై, వెంకన్న, వెంకటేశ్వర్లు, అశోక్, రామారావు, మల్లయ్య, సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లు ప్రవేశపెట్టడం సరికాదు

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డా.కోటాచలం



మాట్లాడుతున్న డాక్టర్ కోటాచలం

బొడ్రాయిబజార్ : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో జాతీయ మెడికల్ కమిషన్ బిల్లును ప్రవేశపెట్టడం సరి కాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కోటాచలం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కమిషన్ పెట్టడం వల్ల ఇబ్బందులు జరిగే అవకాశం ఉంద న్నారు. ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కమిటీ వేయ డంతో ఆ కమిటీతో నాన్ డాక్టర్లకు అవకాశం ఉన్నందున భవిష్యత్ మెడికల్ సమస్యలపై చర్చించే అవకాశం కోల్పోయే ప్రమాద ముందన్నారు. ఆయూష్ డాక్టర్లకు బ్రిడ్జికోర్సు నిర్వహించి అల్లోపతి డాక్టర్లతో సమానంగా అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం పూను కోవడం సరికాదన్నారు. ఈ విష యంపై కేంద్ర ప్రభుత్వం పునరా లోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా వైద్యులు అత్యవసర కేసులు మినహా వైద్య సేవలు నిలిపేసి నిరసన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

ఇంటింటికీ డైరీల పంపిణీ



డైరీ పంపిణీ చేస్తున్న గండూరి కృపాకర్ పావని దంపతులు

సూర్యాపేటటౌన్ : నూతన సంవత్సరం 2018 డైరీని టీఆర్‌ఎస్ పట్టణ నాయకులు గండూరి కృపాకర్, కౌన్సిలర్ పావని దంపతులు ఆవిష్కరించి వార్డు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద వస్త్రదుకాణ సముదాయం జీ షాపింగ్‌మాల్ డైరీలను ఇంటింటికీ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, ప్రధాన కార్యదర్శి గోపగాని రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలని గిరిజనుల ధర్నా

చివ్వెంల : ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలా లను తమకే కేటాయించాలని మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్ననాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లిలోని కలెక్టర్ కార్యా లయం ఎదుట మండల కేంద్రం ఆవాసం సూర్యానా యక్‌తండావాసులతో కలిసి ధర్నాలో పాల్గొని మాట్లాడారు. 1983 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తండావాసులు 54మందికి 570 సర్వే నెంబర్‌లో 4 ఎకరాల 18గుంటల స్థలాన్ని కేటాయిం చారని, ఇప్పుడు ఆ స్థలంలో మార్కెట్‌శాఖ నిర్మించ నున్న గోడౌన్లకు కేటాయించారని, అధికారులు స్వాధీన పర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నా రని తెలిపారు. ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేని కారణంగా ఇండ్లు నిర్మించుకోలేదని తెలి పారు. అధికారులు మా యందు దయ ఉంచి మా స్థలాన్ని మాకే కేటాయించాలని తండావాసులు కోరారు. కార్యక్రమంలో అమ్మనాయక్, వాల్యు, భిక్షం, మోతీలాల్, భీమా, లక్ష్మి, సైదా పాల్గొన్నారు.

'బోరును వెంటనే సీజ్ చేయాలి'

సూర్యాపేటరూరల్ : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో వాల్టా చట్టాన్ని అతిక్రమించి వ్యవసాయ భూమిలో వేసిన బోరును వెంటనే సీజ్ చేయాలని రైతు రాత్ల రెడ్యా మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాత్రికి రాత్రే తమ బోరుకు 8 అడుగుల దూరంలో నిబంధనలకు విరుద్ధంగా బోరు వేసి మోటారు బిగించడంతో మా బోరు ఎండిపోయి కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్ శిక్షణ


నాగారం : శిక్షణ ఇస్తున్న మార్షల్ ఆర్ట్స్ మాస్టర్

తిరుమలగి, నమస్తేతెలంగాణ : మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణను మంగళవారం స్థానిక ఎంఈఓ శాంతయ్య, మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ జానయ్య ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో శిక్షకులు రాముగౌడ్, యాకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారంలో..

నాగారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థినులకు మూడు నెలల పాటు కరాటేపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రావు మాట్లాడారు. డుతూ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు రాములుగౌడ్, యాకయ్య, ఉపాధ్యాయులు యాదమ్మ, రహెనాబేగం, విద్యాభవాని, పుష్పలత, రాధాకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

శరవేగంగా డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు

- పేదలకు గూడు కల్పిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం
- ఆనందం వ్యక్త చేస్తున్న ప్రజలు


అనంతారంలో జరుగుతున్న డబుల్ బెడ్రూం ఇండ్ల పనులు(ఫైల్)

తిరుమలగిరి నమస్తేతెలంగాణ : గూడులేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్రూం ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి ఇండ్లు నిర్మించి ఇస్తున్నది. మండలంలోని అనంతారం గ్రామంలో 3 ఎకరాల 10గుంటల స్థలంలో 65 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గూడు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వెలిశాల గ్రామంలో కూడా 4ఎరాల స్థలంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా..

గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు 200చ.గ రెండు పడకల ఇండ్లు నిర్మించి ఇవ్వటం గొప్ప విషయం అని పలువురు అభిప్రాయం పడుతున్నారు. గత ప్రభుత్వాలు కేవలం రూ.70వేల మాత్రమే పేదల ఇండ్ల నిర్మాణానికి కేటాయించేవి. దీంతో వారు ఇండ్లు కట్టుకోలేక స్థలం లేక ఇబ్బందులు పడేవాళ్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ 200గజాల స్థలంలో పైసా ఖర్చులేకుండా పేదలకు రెండు పడకల ఇండ్లు కట్టించి ఇస్తున్నారు. నిరుపేదలు ఎండావానలకు ఇబ్బందులు పడుతు పూరిగడిసెల్లో అవస్థలు పడుతున్నారు. అలాంటి వారి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని హంగులతో కూడిని డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇసున్నది.

నిరుపేదలకు వరం

డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం నిరుపేదలకు వరంగా మారనుంది. ఏండ్ల తరబడి ఇండ్లు లేని వారికి ప్రభుత్వం పెద్ద ఎత్తున డబుల్ ఇండ్లను నిర్మించి ఇస్తుండటంతో నిరుపేదలు వరంగా భావిస్తున్నారు. ఇప్పటికే అనేక చోట్ల డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. త్వరలో అనంతారంలో కూడ ఇండ్ల నిర్మాణం పూర్తి కానుంది. ఇక వెలిశాల గ్రామంలో డబుల్ ఇండ్ల నిర్మాణ పనులు జరిగితే సుమారు 70 ఇండ్ల వరకు నిరుపేదలకు అందే అవకాశం ఉంది.

డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇవ్వడం గొప్పవిషయం



తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వటం గొప్పవిషయం. గత ప్రభుత్వాలు నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదు. గూడు లేక ఇండ్ల స్థలాలు లేక నానా అవస్థలు పడ్డారు. సీఎం కేసీఆర్ అన్ని సౌకర్యాలతో పేదలకు పైసా ఖర్చులేకుండా200గజాల్లో ఇండ్లు నిర్మించి ఇవ్వటం తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైనది. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చొరవతో అనంతారంలో డబుల్ ఇండ్ల నిర్మాణం వేగంగా జరగటం ఆనందంగా ఉంది. నియోజక వర్గం అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కు కృజ్ఞతలు.

– కారుపోతుల నరేష్, అనంతారం,

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌మాదిగ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రవీణ్‌మాదిగ తదితరులు

తుంగతుర్తి : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రవీణ్‌మాదిగ కోరారు.మంగళవారం మండల కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు.చెప్పు, డప్పు కొట్టే వారికి రూ.2వేల పింఛన్ ఇవ్వాలని కోరుతూ రేపు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పానుగంటి గణేష్, టీఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఆకారపు వెంకన్న, మండల కార్యదర్శి వంగాల వెంకన్న, మండల నాయకులు ఆకారపు రాములు, శాగంటి వెంకన్న, సోమయ్య, మనోజ్, తడకమళ్ల సైదులు, నగేష్,జాని తదితరులు పాల్గొన్నారు.

'డప్పు, చెప్పు కుట్టే వారికి రూ.2వేల పింఛన్ ఇవ్వాలి'

మద్దిరాల : డప్పు, చెప్పు కుట్టే వారికి రూ.2వేల పింఛన్ ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్యమాదిగ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం డప్పు కొట్టే వారికి సభ్యత్వాలు అందజేసి మాట్లాడారు. డప్పు కొట్టడం, చెప్పులు కుట్టడం దళితుల కులవృత్తి అని దాన్ని నమ్ముకొని జీవించే వారి బతుకులకు భరోసానిస్తూ రూ.2వేల పింఛన్ ఇవ్వాలన్నారు. దాడులను దళితులపై దాడులను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధికార ప్రతినిధి పాల్వాయి సుజాత మాదిగ, మాతంగి రవిందర్, హనుమాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయానికి కుర్చీల బహూకరణ

అర్వపల్లి : మండళ పరిధిలోని రామన్నగూడెంలో గ్రామ సచివాలయానికి గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.5వేల విలువ చేసే కుర్చీలను మంగళవారం విరాళంగా బహూకరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రామసాని రవి, వజ్జె నాగమ్మ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మర్రి నర్సయ్య, మత్స్యకార సోసైటీ అధ్యక్షుడు అంకిరెడ్డి వెంకులు, నాయకులు వజ్జ వీరయ్య, తవిటి సైదులు, నూకల కిష్టయ్య, తూటిపెల్లి ఎల్లయ్య, దాసరి సైదులు, కాంచాని లింగయ్య, కారింగుల శ్రీను, ఏర్పుల వెంకన్న, సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


కుర్చీలు అందజేస్తున్న దాతలు

'రైతులకు 24గంటల విద్యుత్ సరఫరాపై హర్షం'

నూతనకల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గంటల విద్యుత్‌ను సరఫరా చేసినందుకు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందాళ దామోదర్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎల్మినేటి కృష్ణప్రశాంత్, చూడి లింగారెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్, తుంగతుర్తి విద్యాసాగర్‌రావు, చురకంటి చంద్రారెడ్డి, రేసు వెంకటేశ్వర్లు, బానాల సత్యనారాయణరెడ్డి, పులుసు వెంకన్న, బిక్కి బుచ్చయ్యఉన్నారు.

'గ్రామ పంచాయతీ ఎన్నికలను యధాతథంగా నిర్వహించాలి'

అర్వపల్లి : జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను యధాతథంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సీపీఎం నాయకులు యాదగిరిరావు, మచ్చ నర్సయ్య, ఎ.అవిలయ్య, వినయ్ కుమార్, సైదులు, వెంకన్న, కె.సరోజ, ఆదమ్మ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : ఎస్సారెస్పీ కాల్వల మరమ్మతులు త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి కడెం లింగయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.